# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 17, నవంబర్ 2026 16 పేజీలు


## అంజన్న చందనం అంటే భక్తులకు బంగారమే!



5లో



## కరీంనగర్ అభివృద్ధికి పాలకవర్గం వేగంగా అడుగులు వేస్తోంది




16లో

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్... 41 వ డివిజన్ లో రూ. 50 లక్షలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

కరీంనగర్, ప్రభాత వార్త ప్రతినిధి : నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నగర పాలక సంస్థ ముందుకు సాగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా సోమవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 41 వ డివిజన్ లో పర్యటించారు. భగత్ నగర్ భగత్ సింగ్ చౌరస్తాలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్ నాంపల్లి...

## ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల

# బీమా భరోసా



2లో



**పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కవచం**

**ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు నవంబర్ 19న శ్రీకారం**

**జగిత్యాల జిల్లాలో 2,83,458 కుటుంబాలకు ప్రయోజనం**

**అర్హుల గుర్తింపు, పారదర్శక నమోదుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి శ్రీకారం చుడుతోంది. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో రూ.5 లక్షల బీమా మొత్తాన్ని అందించడం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ జీవిత బీమా రక్షణ కల్పించే దిశగా చేపడుతున్న ఈ కార్యక్రమం దేశంలోనే వినూత్న సామాజిక భద్రతా పథకంగా ప్రభుత్వం పేర్కొంటోంది.

## బలహీన వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి పొన్నం ప్రభాకర్

**దివ్యాంగులు, వయోవృద్ధుల ఆత్మగౌరవం పెంచేలా ఉచిత ఉపకరణాల పంపిణీ**

**సైదాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో అలింకో ఆధ్వర్యంలో భారీ లబ్ధిదారుల ఎంపిక శిబిరం**

**కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి**

కరీంనగర్,ప్రభాత వార్త ప్రతినిధి: సమాజంలో నిరాదరణకు గురవుతున్న దివ్యాంగులు, వయోవృద్ధులకు అండగా నిలిచి, వారిలో ఆత్మవిశ్వాసం నింపడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన సంకల్పమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అలింకో ఆధ్వర్యం లో దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన లబ్ధిదారుల ఎంపిక (అసెస్‌మెంట్) శిబిరాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి మంత్రి ఘనంగా ప్రారంభించారు.



2లో

## తెరుచుకున్న శబరిమలై.. ఆలయ ద్వారాలు..

**పోటెత్తిన 50వేల పైచిలుకు భక్తులు.. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు..**

**నాలుగంచెల రక్షణ వ్యవస్థ.. నిబంధనలు కఠినతరం..**

జమ్మికుంటహుజూరాబాద్, ప్రభాతవార్త: కలియుగంలో ప్రత్యేక్ష దైవంగా విరాజిల్లుతున్న అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు హరిహరుల పుత్రుడు, కారణ జన్ముడైన పరుశరాముడు ప్రతిష్టించిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కేరళ రాష్ట్రం పట్టంతిట్ట జిల్లా శబరిమలై పంచగిరిలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం సోమవారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో ఆలయ ప్రధాన తంత్రి శ్రీ కండరారు బ్రహ్మదత్తన్ మేల్ శాంతి అరిక్కర సుబ్రహ్మణ్యన్, శంకరన్ నంబూద్రిత్రో పాటు ట్రావెల్ కోర్ దేవస్థానం అధికారులు మండల పూజ మహోత్సవాల సందర్భంగా ఆలయాన్ని తెరిచారు.



5లో

# ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల బీమా భరోసా

## పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కవచం

## ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు నవంబర్ 19న శ్రీకారం

## జగిత్యాల జిల్లాలో 2,83,458 కుటుంబాలకు ప్రయోజనం

## అర్హుల గుర్తింపు, పారదర్శక నమోదుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి శ్రీకారం చుడుతోంది. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో రూ.5 లక్షల బీమా మొత్తాన్ని అందించడం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ జీవిత బీమా రక్షణ కల్పించే దిశగా చేపడుతున్న ఈ కార్యక్రమం దేశంలోనే వినూత్న సామాజిక భద్రతా పథకంగా ప్రభుత్వం పేర్కొంటోంది.

### కుటుంబ పెద్దకు రక్షణ.. కుటుంబానికి భరోసా

కుటుంబాన్ని పోషించే వ్యక్తి ఆకస్మికంగా మరణిస్తే ఆ కుటుంబంపై ఆర్థిక భారం పడుతుంది. పిల్లల చదువులు, కుటుంబ పోషణ, వైద్యం, ఇతర అత్యవసర ఖర్చులు భారంగా మారుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో బాధిత కుటుంబం ఇతరులపై ఆధారపడకుండా కొంతవరకు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రూ.5 లక్షల బీమా మొత్తం ఉపయోగపడనుంది. ముఖ్యంగా రోజువారీ కూలీలు, అసంఘటిత రంగ కార్మికులు, చిన్నచిన్న ఉపాధి పనులపై ఆధారపడే కుటుంబాలకు ఈ పథకం సామాజిక భద్రతా కవచంగా నిలవనుంది.కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది ఉపాధి పొందుతున్న సందర్భంలో బీమా రక్షణ ఎవరికి కల్పించాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం ఉంటుంది. కుటుంబ ఆదాయంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న వ్యక్తి, ఆయనపై ఆధారపడుతున్న కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబ పోషణలో కీలకంగా ఉన్న వ్యక్తి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని బీమా కోసం వ్యక్తిని ఎంపిక చేసుకోవచ్చు.

### నామినీ ఎంపికలో కుటుంబానికే స్వేచ్ఛ

పథకంలో నామినీ ఎంపికకు కూడా ప్రాధాన్యం ఇవ్వనున్నారు. బీమా పొందే వ్యక్తి తన కుటుంబ సభ్యుల్లో ఒకరిని లేదా పలువురిని నామినీలుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. నామినీల పేర్లు, వారి సంబంధాలు, ఆధార్ వివరాలు, బీమా పొందే వ్యక్తి వివరాలు, బీమా మొత్తంలో వాటాల పంపిణీ వంటి అంశాలను నమోదు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నమోదు పూర్తయిన అనంతరం వివరాలను మరోసారి పరిశీలించి కుటుంబ సభ్యుల అంగీకారంతో ప్రక్రియను పూర్తి చేయనున్నారు.

### ఆధారంగా ఆధార్ వివరాలు

పథకానికి అర్హులను గుర్తించే సమయంలో ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా పరిగణించనున్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హుల వివరాలను సేకరించనున్నారు. అర్హుల గుర్తింపులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయి సిబ్బంది వివరాలను పరిశీలించనున్నారు.

### 14 నుంచి 18 వరకు అవగాహన

పథకం ప్రారంభానికి ముందు నవంబర్ 14 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డప్పు చాటింపు, దండోరా, ఇంటింటి ప్రచారం ద్వారా పథకం వివరాలను ప్రజలకు తెలియజేయనున్నారు. పట్టణ ప్రాంతాల్లోనూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పథకం ఉద్దేశం, అర్హతలు, వయోపరిమితి, బీమా మొత్తం, బీమా పొందే వ్యక్తి ఎంపిక, నామినీ వివరాలు, నమోదు విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.

### 19 నుంచి ప్రత్యేక నమోదు కేంద్రాలు

నవంబర్ 19న పథకం ప్రారంభమైన అనంతరం గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. అర్హులైన కుటుంబాల నుంచి వివరాలు సేకరించి డిజిటల్ విధానంలో నమోదు చేయనున్నారు. కుటుంబ సభ్యులు ఎంపిక చేసిన బీమా పొందే వ్యక్తి వివరాలతో పాటు నామినీ వివరాలు, వాటాల పంపిణీ నిష్పత్తి తదితర అంశాలను పక్కాగా నమోదు చేయనున్నారు. నమోదు సమయంలో కుటుంబ సభ్యుల అంగీకారం తీసుకోవడంతో పాటు నమోదు చేసిన వివరాలను వారికి మరోసారి చదివి వినిపించి నిర్ధారించనున్నారు.

### జగిత్యాలలో 2.83 లక్షల కుటుంబాలకు ప్రయోజనం

జగిత్యాల జిల్లాలో పథకం అమలుకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో అర్హుల గుర్తింపు, అవగాహన, నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మొత్తం 2,83,458 కుటుంబాలకు పథకం ప్రయోజనం చేకూరేలా ప్రణాళిక సిద్ధం చేశారు. జిల్లాలోని 20 మండలాల పరిధిలో 385 గ్రామ పంచాయతీల ద్వారా 2,01,038 కుటుంబాలకు, ఐదు మున్సిపాలిటీల పరిధిలోని 136 వార్డుల ద్వారా 82,420 కుటుంబాలకు పథకంపై అవగాహన కల్పించనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలను కలిపి మొత్తం 521 పంచాయతీలు, వార్డుల పరిధిలో ప్రచారం, నమోదు కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### కష్టకాలంలో కొండంత అండ

కుటుంబ పెద్దను కోల్పోయిన విషాదాన్ని ఏ ఆర్థిక సాయమూ భర్తీ చేయలేనప్పటికీ, ఆ సమయంలో కుటుంబం పూర్తిగా ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లకుండా నిలబెట్టేం దుకు ఈ పథకం ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పిల్లల విద్య, కుటుంబ పోషణ, అత్యవసర అవసరాలకు రూ.5 లక్షల బీమా మొత్తం కొంతవరకు ఆసరాగా నిలవనుంది.సంక్షేమ పథకాలతో పాటు సామాజిక భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి కుటుంబానికీ ఆర్థిక రక్షణ కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# పేద, బలహీన వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ అసలైన లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్

## దివ్యాంగులు, వయోవృద్ధుల ఆత్మగౌరవం పెంచేలా ఉచిత ఉపకరణాల పంపిణీ

## సైదాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో అలింకో ఆధ్వర్యంలో భారీ లబ్ధిదారుల ఎంపిక శిబిరం

## కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి

**కరీంనగర్,ప్రభాత వార్త ప్రతినిధి:** సమాజంలో నిరాదరణకు గురవుతున్న దివ్యాంగులు, వయోవృద్ధులకు అండగా నిలిచి, వారిలో ఆత్మవిశ్వాసం నింపడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన సంకల్పమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అలింకో ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన లబ్ధిదారుల ఎంపిక (అసెస్‌మెంట్) శిబిరాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి మంత్రి ఘనంగా ప్రారంభించారు.





### అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆధునిక ఉపకరణాలు:

శిబిరంలోని వివిధ విభాగాలను పరిశీలించి, లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. దివ్యాంగులు, వృద్ధులు ఇతరులపై ఆధార పడకుండా ఆత్మగౌరవంతో జీవించేందుకు అవసరమైన ఆధునిక పరికరాలను (బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు, ఊతకర్రలు, కృత్రిమ అవయవాలు తదితరాలు) ప్రభుత్వం పూర్తి ఉచితంగా అందిస్తుందని భరోసా ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలని, మారుమూల గ్రామాల లోని లబ్ధిదారులను సైతం గుర్తించి వారి పేర్లు నమోదు చేసేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. వేగంగా పరికరాల పంపిణీకి చర్యలు కలెక్టర్ చిత్రా మిశ్రా:జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ.. అలింకో నిపుణుల బృందం లబ్ధిదారుల వైకల్య శాతా న్ని, అవసరాలను శాస్త్రీయంగా పరీక్షించి నమోదు చేసుకుంటోందని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తయిన వెంటనే, అత్యంత వేగంగా నాణ్యమైన ఉపకరణాలను తెప్పించి లబ్ధిదారులకు అందజేస్తామని పేర్కొన్నారు.

### భారీగా తరలివచ్చిన లబ్ధిదారులు:

ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రజాప్రతి నిధులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవో, అలింకో ప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి దివ్యాంగులు, వయోవృద్ధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ పేర్లను నమోదు చేసుకున్నారు.



# తెరుచుకున్న శబరిమలై.. ఆలయ ద్వారాలు..

## పోటెత్తిన 50వేల పైచిలుకు భక్తులు.. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు..

## నాలుగంచెల రక్షణ వ్యవస్థ.. నిబంధనలు కఠినతరం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కలియుగంలో ప్రత్యేక్ష దైవంగా విరాజిల్లుతున్న అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు హరిహరుల పుత్రుడు, కారణ జన్మడైన పరుశరాముడు ప్రతిష్టించిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కేరళ రాష్ట్రం పట్టంతిట్ట జిల్లా శబరిమలై పంచగిరిలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం సోమవారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో ఆలయ ప్రధాన తంత్రి శ్రీ కండరారు బ్రహ్మదత్తన్ మేల్ శాంతి అరిక్కర సుబ్రహ్మణ్యన్, శంకరన్ నంబూద్రితో పాటు ట్రావెల్ కోర్ దేవస్థానం అధికారులు మండల పూజ మహోత్సవాల సందర్భంగా ఆలయాన్ని తెరిచారు. అప్పటికే దేశ నలుమూలాల అనేక రాష్ట్రాల నుండి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుండి గత 45రోజుల క్రితమే మండల దీక్షలు ధరించిన స్వాములు దీక్షలు పూర్తి చేసి సోమవారం ఉదయానికల్ల శబరిమలై ఆలయ సన్నిదానానికి సుమారు 50 వేల పై చిలుకు మంది ఇరుముళ్లు ధరించి శబరిమలై కొండలు దిక్కులు పిక్కటిల్లే విధంగా.. ఓం శ్రీ స్వామియే శరణు అయ్యప్ప అన్న నినాదాలతో రాత్రి 11గంటల వరకు పదునెట్టంబడి మెట్లు ఎక్కి స్వామివారిని దర్శించుకున్నట్లు ట్రావెల్ కోర్ దేవస్థానం అధికారులు వెల్లడించారు. ఇప్పటికే గత నాలుగు మాసాలుగా శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయ సన్నిదానం పరిసర ప్రాంతాలను వేలాది మంది కార్మికులతో పరిశుభ్రంగా తీర్చిదిద్ది అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణాన్ని ఈహోలోక వైకుంఠంగా తీర్చిదిద్దారు. ప్రతియేట నవంబర్ 16వ తేదిన ప్రారంభమైన మండల పూజలు డిసెంబర్ 27వ తేది వరకు దర్శనాల కోసం ఆలయాలు తెరిచి ఉంటుంది. ఆ రాత్రి ఆలయాన్ని మూసివేసి 30వ తేదిన మకర విలక్కోసం ఆలయాన్ని తెరుస్తారు. తెరిచిన ఈ ఆలయం 2027 జనవరి 14వ తేదిన మకరజ్యోతి మహాపర్వదినం ఉంటుంది. జనవరి 20వ తేదిన రాత్రి ఆలయాన్ని ఎప్పటిలాగానే మూసివేస్తారని ట్రావెల్ కోర్ దేవసం ప్రకటించింది. నేటి నుండి దేశం నలుమూలాల నుండి లక్షలాది మంది అయ్యప్ప మాలలు ధరించిన స్వాములతో పాటు నాన్ అయ్యప్పలు స్వామి వారిని దర్శించుకోనున్నారు.

### నిబంధనలు కట్టుదిట్టం..

ప్రపంచంలోనే అతి తక్కువ సమయంలో అధిక సంఖ్యలో లక్షల్లో భక్తులు వచ్చే ప్రధాన ఆలయం శబరిమలై ఆలయం కావడంతో ఉగ్రమూకల దృష్టి ఆలయంపై ఉందన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఇంటలిజెన్స్ వర్గాల అధేశాలతో కేరళ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ స్పెషల్ ఫోర్స్ పోలీస్ బలగాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అధిక సంఖ్యలో పోలీసులను తీసుకుని కట్టుదిట్టమైన నాలుగంచెల భద్రత వ్యవస్థ శబరిమలై ఆలయానికి సమీపంలో ఉన్న నీల్‌కల్, పంబా నది మొదలుకుని శరన్ గుత్తి వరకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు దేవస్థానం బోర్డు వెల్లడించింది. శబరిమలైకి దైవ దర్శనార్థం వచ్చే అయ్యప్ప స్వాములు విధిగా వారి వెంట ఆధార్ కార్డు, (ఓరిజనల్), జిరాక్స్‌లు నామినికి సంబంధించిన ఆధార్ కార్డు సైతం తీసుకురావల్సి ఉంటుందని దేవసం బోర్డు ప్రకటించింది. ఈసారి నుండి శబరిమలైకు వచ్చే భక్తులకు దేవస్థానం బోర్డు ప్రతి భక్తుడికి 2లక్షల రూపాయల జీవితా భీమా సౌకర్యం కల్పిస్తుంది. దీనికి తోడు ప్రతి భక్తుడు దర్శనం కోసం దేవస్థానం వెబ్‌సైట్‌లో వర్చువల్ దర్శనం బుకింగ్ చేసుకోవాలని, దానితో పాటు వసతి (రూంలు) బుకింగ్ చేసుకోవాలని దేవస్థానం బోర్డు వెల్లడించింది. పేలుడుకు సంబంధించిన, నిప్పుకు సంబంధించిన నిషేదిత ఏ పదార్థాలను కానీ, వస్తువులను కానీ అనుమతించరని ఆలయ అధికారులు వెల్లడించారు. నేటి నుండి దేశం నలుమూలాల నుండి అన్ని రహదారులు శబరిమలై వైపు సాగుతుండడంతో ఈయేడు గతంలో కంటే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ట్రావెల్ కోర్ దేవస్థానం బోర్డు వెల్లడించింది.



# దైవ దర్శనానికి వెళ్లి అనంత లోకాలకు..

### గుడికి వెళ్లేందుకు టెంకాయ కోసం రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని వ్యక్తి మృతి.. విషాదంలోనూ మృతుని నేత్రాలు దానం చేసిన కుటుంబీకులు

**మల్యాల, ప్రభాతవార్త:** కరీంనగర్ జగిత్యాల రహదారిలోని మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని మద్దుట్ల గ్రామానికి చెందిన సుంచుల నడిపి మల్లయ్య (67) మృతి చెందాడు, కార్తిక సోమవారం సందర్భంగా తన భార్యతో కలిసి పెంబట్ల లోని ఆల్నాయ కు బయలుదేరిన ఆయన టెంకాయ కొనేందుకు మహా మార్ట్ దుకాణానికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా, కరీంనగర్ దారి నుండి జగిత్యాల వైపు అతివేగంగా వచ్చిన బొలెరో కారు( టీ ఎస్ 21ఈ 9444) మల్లయ్య ను ఢీకొంది, ఈ సంఘటనలో మల్లయ్య కొంత దూరం ఎగిరిపడ్డాడు, వేగంగా వచ్చి కారు ఢీకొనడంతో తల కు తీవ్రంగా గాయం కావడంతో పాటు అనేక అవయవాలు విరిగిపోగా, స్థానికులు వెంటనే జగిత్యాల ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు, దేవుని సన్నిధికి వెళ్లి టెంకాయ కొట్టేందుకు బయలుదేరిన మల్లయ్య ప్రమాదంలో మృతి చెందిన సంఘటన గ్రామంలో విషాదం నెలకొంది, కాగా,ప్రమాదంపై మృతుని భార్య రాజవ్వ ఇచ్చిన ఫిర్యాదు



మేరకు కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు, కన్నీటి శోకంలోను నేత్రదానం కాగా, ఈ ప్రమాదంలో మల్లయ్య ఆకస్మిక మృతి చెంది కుటుంబ సభ్యులు శోకసముద్రంలో ఉన్నప్పటికీ, ఆయన నేత్రాలు సజీవంగా మరొకరి జీవితంలో వెలుగునిచ్చేందుకు నేత్రదానంకు అంగీకరించారు, ఈ మేరకు హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి నేత్రాలను దానం చేసి ఆయన కుటుంబ సభ్య లు మానవత్వాన్ని చాటుకున్నారని మల్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు, ప్రమాద సంఘటనలో మరణానంతర్ న నేత్రదానం మరొకరికి జీవితం వెలుగులు ప్రసాదిస్తుందని దీనిపై అవగాహన చెందాలని ఆయన అన్నారు, ఇదిలా ఉండగా ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు,

## నేరాలు-దారుణాలు

# లబ్ధిదారులకు చేయూత పెన్షన్ పత్రాల పంపిణీ...

### అందజేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని ప్రతాప సాయి రెడ్డి గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుహాసిని, హుజురాబాద్ ఆర్డీవో నాయక్ వాడి జల కుమారి, తహశీల్దార్ జక్కని నరేందర్, మున్సిపల్ కమిషనర్ బండి కిషన్, ఎంపీడీవో తూర్పాటి సునీత, చెల్పూర్ సర్పంచ్ వంతడుపుల కస్తూరి, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అంజన్న చందనం అంటే భక్తులకు బంగారమే!

### కొండగట్టు అంజన్నకు సింధూర లేపనం..
### భక్తి, విశ్వాసానికి ప్రతీక! ఆంజనేయస్వామి
### ఆరాధనలో సింధూరానికి విశిష్ట స్థానం.
### కొండగట్టులో కొనసాగుతున్న చందనోత్సవం

**మల్యాల ,ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారికి సింధూర లేపనం చేయడం విశేషమైన ఆధ్యాత్మిక సంప్రదాయంగా భక్తులు భావిస్తారు. 60 ఏళ్ల తర్వాత కొండగట్టులో శ్రీ స్వామివారి చందనోత్సవం చేపట్టడం ఈనెల 21 నుండి శ్రీ స్వామివారి నిజరూప దర్శన భాగ్యం కలగడం భక్తులు తమ అదృష్టంగా భావిస్తున్నారు, అయితే కొండగట్టు ఆలయంలో ఆంజనేయస్వామి ఆరాధనలో సింధూరానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. స్వామివారికి సింధూరం సమర్పించడం వెనుక భక్తి, అంకితభావం, రామభక్తికి సంబంధించిన పురాణగాథలు ఎన్నో ఉన్నాయి. హిందూ సంప్రదాయంలో సింధూరం శుభానికి, మంగళానికి, శక్తికి ప్రతీకగా భావిస్తారు. ముఖ్యంగా ఆంజనేయస్వామికి సింధూరం అంటే అత్యంత ప్రీతికరమని భక్తుల విశ్వాసం. అందుకే దేశంలోని అనేక హనుమాన్ ఆలయాల్లో స్వామివారికి సింధూర లేపనం చేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఇక కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడు స్వామి వారి దర్శనం చేసుకోవడంతోపాటు చందనం తమలపాకులో తీసుకెళ్లడం ఇక్కడ ప్రత్యేకత,! శ్రీ స్వామివారి చందనం సింధూరం బొట్టు కోసం భక్తులు ఆరాటపడుతుంటారు, ఆలయంలో అందించే ఈ బొట్టు తమలపాకులో మలుచుకుని తమ కుటుంబంలో ప్రతి ఒక్కరు నుదుటబొట్టుకుంటే శత్రువు, భూత ప్రేతాలు, ప్రమాదాల నుండి శ్రీ ఆంజనేయ స్వామివారు రక్షిస్తారని భక్తుల అపారమైన నమ్మకం,,, అంతేకాకుండా, భక్తులు తమ కుటుంబీకుల యోగ క్షేమానికై ఎవరైనా ఇతర రాష్ట్రాలు దేశాలలో ఉంటే వారికి కూడా స్వామివారి బొట్టు ను ప్రత్యేకించి పంపించడం ఇక్కడ ప్రత్యేకతగా కొనసాగుతోంది,

### సీతమ్మ సింధూరం ధరించడం వెనుక హనుమంతుడి భక్తి ....

పురాణాల్లో ప్రచారంలో ఉన్న ఒక కథనం ప్రకారం.. ఒకరోజు హనుమంతుడు సీతాదేవి నుదుటిపై సింధూరం ధరించడాన్ని గమనించి, తల్లి సింధూరం ఎందుకు పెట్టుకుంటున్నారని అడుగుతాడు. అందుకు సీతమ్మ శ్రీరామచంద్రుడి ఆయురారోగ్యాలు, శ్రేయస్సు కోసం సింధూరం ధరిస్తున్నానని చెబుతుంది. ఆ మాటలు విన్న హనుమంతుడు చిటికెడు



సింధూరం వల్లే శ్రీరాముడికి మేలు కలుగుతుందంటే, తాను ఒళ్లంతా సింధూరం పూసుకుంటే తన ప్రభువుకు మరింత మేలు జరుగుతుందని భావించి శరీరమంతా సింధూరం పూసుకుంటాడని భక్తి సంప్రదాయం చెబుతోంది. ఈ కథ హనుమంతుడి అపారమైన రామభక్తికి ప్రతీకగా నిలుస్తోంది.

### కొండగట్టులో ప్రత్యేక సంప్రదాయం....

కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతి మంగళవారం, శనివారం స్వామివారికి సింధూర లేపనం చేయడం అనాదిగా వస్తున్న ఆచారంగా కొనసాగుతుంది. ఈ నిరంతర సంప్రదాయం కారణంగా స్వామివారి మూలవిరాట్‌పై సింధూరం పొరలు పేరుకుపోయాయి. ఈ పొర సుమారు ఆరు అంగుళాల మేరకు చేరిందని ఆలయ అర్చకుల అంచనా! సింధూర లేపనం కేవలం ఒక అలంకరణ మాత్రమే కాకుండా స్వామివారిపై భక్తులకు ఉన్న అపారమైన విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. సింధూరంతో అలంకరించిన అంజన్నను దర్శించుకుంటే కష్టాలు తొలగి, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు.

### భక్తి సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనం.....

కొండగట్టు అంజన్నకు సింధూర లేపనం వెనుక ఉన్న ప్రధాన అంతరార్థం నిస్వార్థమైన భక్తి, సేవాభావం, శ్రీరామునిపై హనుమంతుడికి ఉన్న అపార మైన ప్రేమ. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం కొండగట్టు క్షేత్ర ఆధ్యాత్మిక ప్రత్యేకతను మరింత చాటిచెబుతోంది. సింధూర వర్ణంలో దర్శనమిచ్చే కొండగట్టు అంజన్నను దర్శించుకోవడానికి భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తుంటారు. దీంతో స్వామివారి చందనం అంటే భక్తులకు బంగారమే మరి!! అయితే, 60 ఏళ్ల తర్వాత స్వామివారి చందనం తొలగింపు మహా సంప్రోక్షణ అద్భుత ఘట్టం ఆదివారం మొదలు కాగా, యాగశాలలో హోమాలు, జపాలు, పారాయణాలు, శ్రీ స్వామివారి చందనం ఉత్పాదన క్రతువు కొనసాగుతోంది, ఈనెల 21న శ్రీ స్వామివారి అసలు రూపం దర్శనం కోసం భక్తులు ఎదురుచూస్తున్నారు.





# గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో శ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత దేవాలయ నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి, సంక్షే మానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గిరిజనుల ఆచార వ్యవహారాలు, సంస్క ృతి, సంప్రదాయాలను కాపా డేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని పేర్కొన్నారు. గిరిజన సమాజం అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.శ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ సమాజానికి అందించిన సేవలు, బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో ఐక్యత, సోదరభావం, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. దేవాలయాల నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక విలువలు, మన సంస్క ృతి, సంప్రదాయాలు భావితరాలకు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, బంజారా సమాజ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో కోరుట్ల క్రీడాకారిణికి రజత పతకం

**అండర్14 బాలికల విభాగంలో సత్తా చాటిన అయేషా మరియం**




**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో నవంబర్ 14, 15 తేదీల్లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో కోరుట్ల పట్టణానికి చెందిన క్రీడాకారిణి అయేషా మరియం అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించింది.అండర్14 బాలికల విభాగంలోని అండర్26 కేజీల వెయిట్ కేటగిరీలో ఫైనల్ పోరులో ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్‌ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రాజశేఖర్ చేతుల మీదుగా రజత పతకాన్ని అందుకుంది.తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కురువ శ్రీహరి, రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ గందే సంతోష్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు కోల గంగారావు, మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మెట్పల్లి ప్రెసిడెంట్ ఎలగందుల అజయ్ కుమార్, మెట్పల్లి తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు ఎండి యాసిన్, అకాడమీ ట్రెజరర్ నావనంది సుప్రియ తదితరులు అయేషా మరియంను అభినందించారు.

## గీత కార్మికులకు న్యాయం చేయాలి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త**



: కోరుట్ల మండలం సంగెం గ్రామంలో గౌడ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గీత కార్మికులకు పెన్షన్ పంపిణీ విషయంలో అన్యాయం జరిగిందని, వారికి న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా అప్లై చేసుకున్న 10మంది పెన్షన్లను రద్దు చేసినట్లు తెలిసిందన్నారు. పదిమంది పెన్షన్ దారులు రద్దు చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం 51 సంవత్సరాలు నిండిన గౌడ్ అన్నలకు పెన్షన్లు ఇవ్వాలని జీవో మంజూరు చేశారని, ఎక్సైజ్ శాఖ ఏ ఎంక్వయిరీ చేయకుండా రద్దు చేశారో తెలియడం లేదన్నారు. కలెక్టర్, ఆర్డీవోలు పూర్తిస్థాయిలో ఎంక్వైరీ చేసి గౌడ పెన్షన్ దారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, తెలంగాణ గౌడ యువజన వేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షులు యాగండ్ల రమేష్ గౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర ఆలయంలో తిరునక్షత్ర వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం తిరునక్షత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బిర్మంది నరసింహ చారి వైదిక నిర్వహణలో ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. తిరునక్షత్ర సందర్భంగా ఆలయంలో భక్తులు 108 ప్రదక్షిణలు చేసుకొని స్వామివారిని దర్శించుకుని భక్తులు మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర శ్రీ షిరిడి సాయి భక్త మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, శ్రీ వేంకటేశ్వర ఆలయ చైర్మన్ యతి రాజం నరసయ్య, ఆలయ ఈవో విక్రం, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ఆలయ ధర్మకర్తలు శ్రీనివాస్, దివాకర్, పద్మ, రాములు, విజయ్, పలువురు కౌన్సిలర్లు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యం



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి 24 నూతన చేయూత పింఛన్లు మంజూరీ కాగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ గ్రామానికి కొత్తగా 24 చేయూత పింఛన్లు మంజూరైన వారికి డీఆర్డీఓ రఘువరన్, ఎంపీడీఓ రామకృష్ణతో కలిసి పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ద్యాగ గంగాధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ పాలనకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషి, వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. వెంకటాపూర్ గ్రామానికి 24 నూతన పింఛన్లు మంజూరు కావడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు.

## సూర్య డిజిటల్ స్టూడియో ను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య డిజిటల్ స్టూడియో, ఆన్‌లైన్ సెంటర్‌ను సోమవారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టూడియో, ఆన్‌లైన్ సెంటర్ నిర్వాహకుడు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కోండ్ర సురేష్ వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మానకొండూర్ పీఏసీఎస్ చైర్మన్ నాగిశెట్టి రాజయ్య, పార్టీ నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, మంద బక్కారెడ్డి, తమిశెట్టి రాజేష్, సాయిరి దేవయ్య, వంగల మధు, మాతంగి సహదేవ్, ఇర్ఫాన్, మడుపు ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేష్, శంకర్, బోళ్ల మురళీధర్, మ్యాడ తిరుపతిరెడ్డి, కనకం అశోక్, కనకం కుమార్, కుంభం చిరంజీవి, బండెల మహేందర్, గుడాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే

**రామగిరి ప్రభాతవార్త** రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఎలకటూరి అంకమ్మ ఇటీవల మరణించగ వారి కుటుంబ సభ్యులను సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా అంకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న కలవాలా సూరమ్మ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట గ్రామ ఉపసర్పంచి బాసినేని వినోద సత్యనారాయణ, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఇబ్రహీం, జల్లారం మాజీ సర్పంచ్ జగన్నాథుల హరీష్ తోపాటు తదితరులు ఉన్నారు.




## సన్నాలకు రూ.500 రూపాయల బోనస్.

**.ఏఎంసీ చైర్మన్ రేవెల్లి రాజలింగం**



**మానకొండూర్, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో సన్న రకం వరి ధాన్యం క్వింటాల్ కు రూ. 500 బోనస్ గా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేవెల్లి రాజలింగం అన్నారు. సోమవారం మండలంలోని లింగాపూర్, అన్నారం, కే ల్లేడ, కొండపల్కల, గంగిపల్లి, గ్రామాలలో మానకొండూరు సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మానకొండూర్ సొసైటీ చైర్మన్ నాగిశెట్టి రాజయ్య తో కలసి మార్కెట్ చైర్మన్ రేవెల్లి రాజలింగం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ రేవెల్లి రాజలింగం మాట్లాడుతూ మండలంలోని రైతులు ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రతి కేంద్రంలో గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తూకం తదితర ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి, శుభ్రం చేసి తీసుకురావాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి కోతలు ఉండవని, పూర్తి మద్దతు ధర చెల్లిస్తామని స్పష్టం చేశారు. రైతులకు ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు వాల ప్రదీప్ రావు, ఆడేపు రజిత విజయ్, మాడ లక్ష్మి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,ప్యాక్స్ డైరెక్టర్లు ఏనుగు చొక్కారెడ్డి,కొట్టె అంజిరెడ్డి,మాశం రామకృష్ణ,దూలం దేవేంద్ర,కొలిపాక మొగిలి,బుర్ర శ్రీకాంత్,ఏఎంసి డైరెక్టర్లు కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,దూలం వీరస్వామి గౌడ్,రాపాక రాజేశ్వర్,కనకం అశోక్,పార్టీ నాయకులు తోట శ్రీనివాస్,మట్టెపల్లి అంజనేయులు, మాసం రామకృష్ణ, చలిగంటి సంపత్, సొసైటీ ఇన్చార్జి సీఈవో ఎడ్ల స్వామి రెడ్డి, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## అల్లం నారాయణకు పెరిక సంఘం రాష్ట్ర నాయకుల పరామర్శ

**ముత్తారం, ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రెస్ అకాడమీ తొలి చైర్మన్ అల్లం నారాయణ, ఆయన సోదరులు అల్లం రాజయ్య, అల్లం వీరయ్యలను పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్, రాష్ట్ర నాయకుడు మద్దా లింగన్న, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పరామర్శించారు. అల్లం నారాయణ తల్లి అల్లం బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సోమవారం మంథని మండలంలోని గాజులపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో వారు కలిశారు. ముందుగా అల్లం బుచ్చమ్మ చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అల్లం నారాయణ, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం నాయకులు సుంకరి ఆనంద్, దాసరి మల్లేశం, పెద్దపల్లి జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు దుండె మల్లేష్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు పోతరాజు అంజయ్య, గోవిందుల ఆనంద్ ,సెంటినరీ కాలని అధ్యక్షులు ఉగ్గె కుమార్, కందుల సదయ్య, బత్తుల రమేష్, దుండే రవీందర్, బుద్దే ఉదయ్, చింతం కిరణ్, దొమ్మెటి రవీందర్, అంకతి నాగన్న, ఉగ్గే కొమురయ్య, ప్రవీణ్, నవీన్, బేగంపేట ఉపసర్పంచ్ సందేల రేణుక కుమార్, కొట్టే భూమన్న, బుద్దే శంకరయ్య, లగిశెట్టి చంద్రమోహన్, మార్త రాజేశం, దుండె రాజేందర్, బోళ్ల చంద్రశేఖర్, మీస వికాస్ తదితరులున్నారు.

# అపర శబరిమలైలో.. అట్టహాసంగా మండల పూజ మహోత్సవాలు.. ప్రారంభం..

### అయ్యప్ప స్వాముల శరణుఘోషతో మారుమ్రోగిన జమ్మికుంట పట్టణం..

### భక్తివిశ్వాసాలతో.. మానసిక ప్రశాంతతో..

### గురుస్వాముల ఆధ్వర్యంలో మాలలు స్వీకరించండి..

### సిరిమల్లె జయేందర్ గురుస్వామి

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:** అఖిలాండ కోటి బ్రాహ్మాండ నాయకుడు.. హరిహర పుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి 28వ మండల పూజల మహోత్సవాలు సోమవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం లోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కేరళ సాంప్రదాయం ప్రకారం అట్టహాసంగా భక్తిశ్రద్దలతో వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య అశేషంగా తరలివచ్చిన అయ్యప్ప స్వాముల శరణుఘోషల మధ్య ఆలయ ప్రధాన పూజరి గుడవర్తి శ్రీనివాసశర్మ, భార్గవ్ శర్మ, ప్రేమ్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ సరిమిల్లె జయేందర్ గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమైన స్వామివారి సేవలు, దేవతమూర్తులకు విశేష అభిషకంలు, గణపతి పూజ, గణపతి హోమం, కలశపూజల అనంతరం ఆలయంలో 28వ వార్షికోత్సవాల సందర్భంగా అయ్యప్ప స్వాముల శరణుఘోష మధ్య ధ్వజారోహణం వైభవంగా నిర్వహించారు. అనంతరం మండపారాదన, 108 కలశాలకు అష్టోత్తర కలశపూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ప్రధాన మూల విగ్రహానికి నవవిధ అభిషేకంలు, అష్టదశ, అష్టోత్తర కలశ ఘటాబిషేకంలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి జమ్మికుంట పట్టణంలోని ప్రముఖ గురుస్వాములు ఒల్లాల జగదీష్ గురుస్వామి, మామిడాల సురేష్ గురుస్వామి, దండ ఎల్లారెడ్డి గురుస్వాముల ఆధ్వర్యంలో బలిహారం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి మాట్లాడుతూ జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయం గత 28 సంవత్సరాలుగా నిత్యపూజలతో లోక కళ్యాణార్థం అధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని పట్టణ వ్యాపార, వాణిజ్య సంస్థల సహకారంతో పాటు బయటి ప్రాంతాల భక్తుల సహకారం ఆలయ నిర్వాహణకు వెన్నుదన్నుగా నిలుస్తుందని చైర్మన్ జయేందర్ గురుస్వామి వెల్లడించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం అయ్యప్ప స్వాములకు నవంబర్ 16వ తేది నుండి జనవరి 1వ తారీఖు వరకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని, భిక్షకు మహాదాతలు, దాతలు మరింత ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమానికి చేయుతనివ్వాలని జయేందర్ గురుస్వామి పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం మాలధారణ కార్యక్రమం డిసెంబర్ 2వ తేది వరకు అవకాశం ఉన్న స్వాములు దీక్షలు స్వీకరించే అవకాశం ఉన్నదని అలస్యంగా మాలలు ధరించే వారు మకర జ్యోతి దర్శనం అనంతరం మెట్ల పూజలకు వెళ్లే అవకాశం ఉంటుందని మాలలు ధరించే స్వాములు, గురుస్వాముల ఆధ్వర్యంలో ముందకు వచ్చి మాలలు స్వీకరించడానికి సంసిద్ధం కావాలని జయేందర్ గురుస్వామి విజ్ఞప్తి చేసారు. ఆలయంలో ప్రతి రోజు 12.30 గంటల నుండి



మూడు గంటల వరకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పూజ కార్యక్రమాలలో అయ్యప్ప గురుస్వాములు పుల్లూరి ప్రభాకర్ రావు గురుస్వామి, ఒల్లాల దామోదర్ గురుస్వామి, రావుల శ్రీనివాస్ గురుస్వామి, ఎదులాపూర్ అశోక్ గురుస్వామి, చిన్ని వెంకట్ రెడ్డి గురు స్వామి, రాంపెల్లి ప్రకాష్ గురుస్వామి, ఒల్లాల జగదీశ్వర్ గురుస్వామి, అడువాల శ్రీధర్ గురుస్వామి, ఇంగిలి ప్రభాకర్, పసునూటి మురళి గురు స్వామి, బత్తిని సాంబయ్య గురుస్వామి, వేణాచారి గురుస్వామి, ఎదులా పూరం శ్రీనివాస్ గురుస్వామి, మల్లయ్య గురుస్వామిలతె పాటు రేండ్ల మురళిస్వామిలతో పాటు వందలాది మంది మాలలు ధరించిన స్వాములతో పాటు మహిళలు పాల్గొన్నారు.

### కన్నుల పండుగగా బలిహారం..

జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం మండలపూజ మహోత్సవాల సందర్భంగా ఆలయంలో పరివార దేవతలకు అష్టదిగ్బందనం చేసి.. అష్ట దిక్కులకు భలిహారం ఇచ్చే దశలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ చైర్మన్ సిరిమల్లె జయేందర్ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం పూజరి శ్రీ సాయి ఆచార్య బృందం అష్టదిక్కులకు (కుష్మాండంలు) గుమ్మడికాయలు భలిహారం ఇచ్చే సమయంలో అత్యంత భక్తిశ్రద్దలతో వేద మంత్రోశ్చరణల మధ్య గురుస్వాములతో ఒక్కొక్క దిక్కుకు ఒక్కొక్క గురుస్వామితో కుష్మాండాలను బలి ఇచ్చారు. ఈ సమయంలో శ్రీ వీరభద్రస్వామిని స్మరిస్తూ గుమ్మడి కాయలను ఖడ్గంతో భలిహారం ఇచ్చే కార్యక్రమం అయ్యప్ప స్వాములను.. చూపరులను మంత్ర ముగ్దులను చేసింది. శరభ.. శరభ.. అంటూ అష్టదిక్ పాలకులను దిగ్బందనం చేసింది. ఈ పూజ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయం పూజరి ప్రేమ్ నారయణ మిశ్ర, భార్గవ్ శర్మలతో పాటు వందలాది మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

### నియమనిష్టలతో... మాలలు ధరించండి.. జయేందర్ గురుస్వామి

యావత్తు భారతవనిలో శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయంలో ఆచరించే తాంత్రిక పూజ విధానాలనే గత 28 సంవత్సరాలుగా జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆచారిస్తు వస్తున్నామని ప్రతియేట జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయం నుండి మాలలు ధరించే స్వాములు మండలపూజలు, మకరజ్యోతి, మెట్ల పూజలు, ఓనం, విష్ణు, నెలవారి పూజలకు సైతం జమ్మికుంట ప్రాంతం నుండి శబరిమలై ఆలయంలో జరిగే పూజలకు హాజరుకావడం సంతృప్తికరంగా ఉందని ఆలయ కమిటీ చైర్మన్ 40వ సారి మాలలు ధరించిన సరిమల్లె జయేందర్ గురుస్వామి సంతోషాన్ని వ్యక్తం చేసారు.



# నిరుపేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### చందుర్తి మండలం లో చేయూత పెన్షన్ల పంపిణీ

**చందుర్తి ప్రభాతవార్త,** నిరుపేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యయమని. పేదల సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గరీబీ హఠావో, కూడు,గూడు,గుడ్డ నినాదాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. దేశంలో పేదల సంక్షేమానికి నిజమైన పునాది వేసింది ఇందిరమ్మ రాజ్యమేనని స్పష్టం చేశారు. సోమవారం చందుర్తి మండల కేంద్రంలో 502 మంది లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మంజూరు పత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. మనిషికి రెండు కళ్లల అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో, ప్రతి గడపకు తీసుకెళ్లాల్సి న బాధ్యత ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం భారీ అప్పుల భారాన్ని మోపిందనీ, గత ప్రభుత్వ ఆర్థిక నిర్ణయాల ప్రభావం ఇప్పటికీ రాష్ట్రంపై ఉందని విమర్శించారు. అయినప్పటికీ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. గతంలో రేషన్ కార్డుల్లో కొత్త కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుకోలేని పరిస్థితి ఉండేదని, ప్రజా ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందించడంతో పాటు సన్నబియ్యం పంపిణీ చేపట్టిందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్హులైన పేదలకు కొత్తగా 8,052 పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు ఆది శ్రీనివాస్ వెల్లడించారు. చందుర్తి మండలంలో ఇప్పటికే 6,475 మంది పెన్షన్లు పొందుతుండగా, తాజాగా మరో 502 మందికి కొత్తగా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. కొత్త పెన్షన్లతో కలిపి ప్రతి నెలా రూ.1,52,87,232 మొత్తాన్ని పెన్షన్ల రూపంలో లబ్ధిదారులకు అందించనున్నట్లు వివరించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు, దివ్యాంగులు తదితర అర్హులైన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఈ నెల 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేటలో ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డు కలిగిన అర్హులైన పేద కుటుంబాలకు కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో రూ.5 లక్షల జీవిత బీమా అందించాలన్నది ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. గతంలో రైతులకు మాత్రమే పరిమితమైన బీమా భరోసాను భూమిలేని నిరుపేద కుటుంబాలకు సైతం విస్తరించాలనే గొప్ప ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు ఇంటింటికీ వెళ్లి కుటుంబ పెద్దల వివరాలు సేకరించి అర్హుల పేర్లను నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధ. తాహసీల్దార్ భూపతి. ఎంపీ ఓ రాజేశ్వర్. స్థానిక సర్పంచ్ పులి సత్యం. రుద్రంగి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ చేలు కల తిరుపతి. సింగిల్ విండో చైర్మన్ లు గసికంటి ప్రభాకర్. ఎగోలోపు శ్రీనివాస్. ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి అన్ని గ్రామాల సర్పంచులు. ప్రజా ప్రతినిధులు. లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ధరుల చేతుల్లో రైతులు మోసపోతున్నారు

### వారికి మద్దతు ధర కల్పించాలి

### జగిత్యాల మార్కెట్ ను చల్గల్ కు తరలించాలి

### బీట్ బజార్ మార్కెట్ ను సందర్శించిన మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్,నాయకులు..

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ మార్కెట్ ను మాజీ మంత్రి వర్యులు బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. మార్కెట్కు తీసుకు వచ్చిన తర్వాత పంట ధర తగ్గిస్తున్నారు అన్నారు.ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే అమ్ముకునేందుకు స్థలం చూపకపోతే ఎలా.. వడ్లు అమ్ముకోవడానికి ఎన్ని రోజులు ఇబ్బంది పడాలి అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.నెలకు ఒక్కసారి కూడా ఎక్కడికి పోము.. ఆ దిక్కుమల్లె బస్ మాకు ఎందుకు..కష్టపడి పండించిన ధర ఇవ్వకుండా ఉచిత బస్సు ప్రయాణం పై ఎందుకు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులు కష్టపడితే నౌకరోళ్ళు బతుకుతున్నారు. పంట చేతికి వచ్చేసరికి ధర తగ్గిస్తున్నారు.. ఎవుసం చేస్తే రైతుల కష్టం తెలుస్తది.. రేవంత్ రెడ్డి నీళ్లూ ఇస్తలేడు అని దుమ్మెత్తిపోశారు...కేసీఆర్ యాదికి వస్తున్నాడు..అని రైతులు అన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కోసం స్థలం కేటాయించడంతో స్థలం కొరత ఏర్పడింది. రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారుఇష్టారాజ్యంగా మార్కెట్ కు అప్రకటిత సెలవులు ప్రకటించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రేడర్ల చేతి లో నుండి రైతులకు స్వేచ్ఛ కల్పించాలి.. జై శ్రీరామ్ మినహా ఏ ధ్యానానికి రూ.3000 పెట్టడం లేదు..నీన్నటికీ ఈ రోజుకు ధర ఎందుకు తగ్గింది.. ధాన్యం ట్రాక్టర్లు క్యూ కడితే అధికారులు ఏం చేస్తున్నారు..గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు..దీంతో రైతులు మార్కెట్ యార్డు కు వస్తున్నారు.. రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాల్సి న బాధ్యత అధికారులకు లేదా..జిల్లా యంత్రాంగం ఏం చేస్తుంది అని నిలదీశారు. అధికారులు రైతుల గురించి ఆలోచన చేయాలి.. అధికారుల ఆదేశాలను ట్రేడర్లు అమలు చేయాలి.. విధిలేనీ పరిస్థితి కల్పించడంతో రైతులు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవాల్సి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.చల్గల్ లో ఒక్క ట్రేడర్ మాత్రమే కొనుగోలు చేసేలా అనుమతించారు.. మిగిలిన వాళ్ళు చల్గల్ కు ఎందుకు వెళ్ళడం లేదు అని మార్కెట్ సెక్రటరీ ని నిలదీశారు. రైతులు మాట్లాడుతుంటే సెక్రెటరీ అక్కడి నుండి వెళ్లిపోవడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. తమ పంట కొనుగోలు చేయాలని మహిళా రైతు సీఐ కాళ్లు మొక్కారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని, చల్గల్ కు మార్కెట్ తరలించాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో జీవన్ రెడ్డి మాట్లాడుతూ..జగిత్యాల వ్యవసాయ మార్కెట్ లో మామిడి అధికముగా సాగు చేస్తున్న నేపథ్యంలో 2009 లో 25 ఎకరాలు కేటాయించి మార్కెట్ ఏర్పాటు చేశాను. జగిత్యాల జిల్లాలో ఇప్పటి వరకు క్వింటాల్ ధాన్యం కూడా సేకరించలేదు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని విన్నవించాం..ప్పవేజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మించి మూడేళ్లు గడుస్తుంది.. సిమెంట్ బస్తాలు నిల్వ చేసుకోవడానికే నిర్మాణం చేశారా..అభివృద్ధి కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే వేజ్ నాన్ వెజ్ మార్కెట్ ను వినియోగంలోకి తీసుకురావాల్సి న బాధ్యత లేదా..అని నిలదీశారు.



## ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ నాయకులకు సన్మానం

.మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త




:తెలంగాణ స్టేట్ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన ఏలేటి రాంరెడ్డి మరియు ఈసి మెంబెర్ గా ఎన్నికైన నల్ల రాజేందర్ లను మెట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, మెట్ పల్లి న్యాయవాదుల సమస్యల్ని రాష్ట్రస్థాయిలో వినిపించేందుకు మన ప్రెసిడెంట్ కి ఒక మంచి అవకాశం లభించిందని అన్నారు. ఇట్టి అవకాశాన్ని మెట్ పల్లి బార్ ప్రెసిడెంట్ మరియు జనరల్ సెక్రటరీ లు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, యండి వలియొద్దీన్, కొమిరెడ్డి లింగారెడ్డి, పుప్పాల రాంభూపాల్, రాజేష్ శెట్టి, కటకం వేణుగోపాల్, ఎలముల రాంబాబు, తోగిటి రాజశేఖర్, ఆకుల సురక్ష, తేలు ప్రతాప్, నేరెళ్ల శ్రీధర్, ఓగులపు శేఖర్, జేడి సుధాకర్, బిగుల్లా శంకర్, వెల్మల స్వప్న, కడారి యుగందర్, ద్యావని సత్యనారాయణ, నీరటి రమణ, నత్తి రాజశేఖర్ ఉన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా పథకం చేరేలా కృషి చేయాలి

మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం చేరేలా అధికారులు సిబ్బంది కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. సోమవారంమెట్‌పల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని మెప్మా భవనంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పథకం విధివిధానాలు, అర్హతలు, లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలపై ఆర్పీలు, వార్డు అధికారులు, సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణికి రెండు వినతులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి రెండు వినతులను అధికారులు స్వీకరించారు. వాటిలో రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బి)కు సంబంధించి ఒకటి, గ్రామీణ నీటి సరఫరా శాఖ (ఆర్‌డబ్ల్యూఎస్)కు సంబంధించి మరొక వినతి అందాయి. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సామూహిక సాధారణ సెలవు కోసం ఎంపీఓకు వినతి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు సామూహిక సాధారణ సెలవు (మాస్ క్యాజువల్ లీవ్) మంజూరు చేయాలని కోరుతూ ఎంపీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ నెల 17వ తేదీ మంగళవారం ఒకరోజు సామూహిక సాధారణ సెలవు తీసుకోవడానికి అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరణ తదితర డిమాండ్ల సాధన కోసం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న శాంతియుత సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి జూనియర్ సివిల్ జడ్జి మాధవి



.మెట్ పల్లి టౌన్. ప్రభాత వార్త:

రోజు, రోజుకి వివిధ రూపాలు మార్చుకుంటున్న డ్రగ్స్ కి విద్యార్థులు దూరంగా ఉండాలని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు . బాలల దినోత్సవం సందర్భంగా సోమవారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని నూతన జెడ్పి హైస్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మత్తు పదార్థాలు రోజుకో రూపం సంతరించుకుంటున్న ప్రస్తుత రోజుల్లో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్ పైన దేశవ్యాప్తంగా పక్షం రోజుల ప్రత్యేక అవగాహన ప్రచారం నిర్వహించబడుతోందని తెలిపారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు చట్టపరమైన దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు కూడా వివరించాలని అన్నారు . మత్తుపదార్థాలకు బానిసలైన వారిని త్వరగా గుర్తించి, వారికి సకాలంలో కౌన్సెలింగ్, చికిత్స మరియు పునరావాసం అందించాలని పేర్కొన్నారు. బాలల హక్కులను రక్షి ంచడం మరియు అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంచడం కోసం హెల్ప్‌లైన్ నంబర్లు 15100 న్యాయ సహాయం, 1933 మాదకద్రవ్యాల నియంత్రణ, మరియు 14446 (పునరావాస హెల్ప్‌లైన్) ఉపయోగించుకోవాలన్నారు . ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, న్యాయవాదులు పుప్పాల భానుమూర్తి, తోగిటి రాజశేఖర్,నీరటి రమణ ప్రధాన ఉపాధ్యాయులు నర్సా గౌడ్, సుధాకర్ పాల్గొన్నారు

## పశువుల నీటి కుండీలో పడి ఆరేళ్ల బాలుడు మృతి

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలో విషాద ఘటన చోటుచేసుకుంది... ఆడుకుంటూ వెళ్లిన ఆరేళ్ల బాలుడు ప్రమాదవశాత్తు పశువుల నీటి కుండీలో పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మల్లాపూర్‌గ్రామానికి చెందిన సూర అంజి, లావణ్య దంపతుల చిన్న కుమారుడు సూర బన్నీ (6) ఆదివారం ఇంటి వద్ద ఆడుకుంటూ కనిపించకుండా పోయాడు. కూలి పనికి వెళ్లిన తల్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి కుమారుడు కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు, గ్రామస్తులు కలిసి గాలింపు చేపట్టగా నివాస వీధి చివర ఉన్న పశువుల నీటి కుండీలో బాలుడు మునిగిపోయి కనిపించాడు. బయటకు తీసి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.బాలుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తల్లి సూర లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్లాపూర్ ఎస్సై ఎ. అనిల్ తెలిపారు.




## మున్సిపల్ ఉద్యోగుల వ్యక్తిగత పనుల వినియోగంపై విచారణ జరపాలి

ప్రజావాణిలో కలెక్టర్ కు కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి మున్సిపల్ ఉద్యోగులను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులు వ్యక్తిగత నివాసాల్లో ఇంటి పనుల కోసం వినియోగించుకున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి లో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.గత 15 ఏళ్ల ఉద్యోగుల హాజరు, విధుల కేటాయింపు, వేతనాల రికార్డులను పరిశీలించాలని కోరారు. తమ ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు రూ.2.46 కోట్ల ప్రజాధనం దుర్వినియోగమైనట్లు పేర్కొంటూ, విచారణలో నిజమని తేలితే ఆ మొత్తాన్ని రాబట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ రైసోద్దీన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, బత్తుల నరేష్, అజయ్ గుడికందుల, మసుల ప్రవీణ్, ఖాజా ఆజీముద్దీన్, జెట్టి లక్ష్మణ్, బర్ల సురి తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాల, షాదీఖానా పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :




పట్టణంలోని ప్రైమరీ ఉర్దూ మీడియం పాఠశాల భవన నిర్మాణం, బీడీ కాలనీలోని మైనారిటీ షాదీఖానా అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖుతుబోదీన్ పాషా సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి కేవై ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఏళ్లుగా పనులు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు, నిరుపేద మైనారిటీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన అధికారి త్వరలోనే పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చినట్లు పాషా వెల్లడించారు. కార్యక్రమంలో షేక్ సాజిద్, మహమ్మద్ అఫ్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌ను పరామర్శించిన కొమిరెడ్డి విజయ్ ఆజాద్

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు కాలికి గాయమై విశ్రాంతి తీసుకుంటున్న వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను సోమవారం టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ప్రార్థిస్తూ శాలువాతో సత్కరించి పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేస్తూ విజయ్ ఆజాద్‌ను శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాలను అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాది సురభి అశోక్, నాగరాజు, కిషన్, రాజేందర్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు చేయూత పెన్షన్ మంజూరు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.

**. తంగళ్లపల్లి మండలంలోని లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.**

**.తంగళ్లపల్లి,ప్రభాతవార్త.**

.అర్హులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.తంగళ్లపల్లి మండలంలోని లబ్ధిదారులకు పెన్షన్ అర్హత మంజూరు పత్రాలను తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో సోమవారం పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ పెన్షన్ కోసం ఇప్పటికే దరఖాస్తుదారులు స్వీకరించామని తెలిపారు. అర్హుల ఎంపిక కోసం అధికారులతో విచారణ చేయించామని పేర్కొన్నారు.ఆగస్టు 01 వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని, ఆయా దరఖాస్తులను అధికారులు విచారణ చేయించామని తెలిపారు. ఈ నెల 18 వ తేదీ వరకు మంజూరు పత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. 19వ తేదీన తర్వాత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని వెల్లడించారు. పెన్షన్ తీసుకునే వారిలో పని చేసేంత ఆరోగ్యంగా ఉన్న వారు ఏదైనా ఆదాయం వచ్చే పనులు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. జిల్లా మొత్తం 8,209,



తంగళ్లపల్లి మండలంలో 802 నూతన పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ చేశామని వెల్లడించారు.రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు త్వరలో ఇస్తామని, డబుల్ బెడ్ రూం ఇండ్లు కూడా ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.ఐదు లక్షల విలువైన బీమా వర్తిస్తుందని, అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలు ఇవ్వాలని, ఒక నెల రోజుల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,డీఆర్డీఓ లక్ష్మీ ్మనారాయణ,జిల్లా పంచాయతీ అధికారి వీర భద్రయ్య,ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం మంచు..రాత్రి చలి..అవస్థల్లో ప్రజలు!

**రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత**

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలో చలి పంజా విసురుతోంది.గత కొన్ని రోజులుగా వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులతో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది.ముఖ్యంగా తెల్లవారుజామున మంచు తెరలు కమ్ముకుంటుండగా,చల్లటి గాలులు వీస్తుండటంతో ప్రజలు గజగజ వణుకుతున్నారు.ఉదయం,రాత్రి వేళల్లో చలి ప్రభావం అధికంగా ఉండటంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు.ఉదయం వేళల్లో రహదారులు మంచుతో కప్పుకుపోతుండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు చల్లటి గాలులకు అవస్థలు పడుతున్నారు.ఉదయం పనులకు వెళ్లే రైతులు,వ్యవసాయ కూలీలు చలి తీవ్రతను తట్టుకుంటూ తమ విధులు నిర్వహిస్తున్నారు.రోజువారీ కూలీ పనులకు వెళ్లేవారు,ఉపాధి పనులు చేసుకునే వారు సైతం చలితో ఇబ్బందులు పడుతున్నారు.చలి నుంచి ఉపశమనం పొందేందుకు గ్రామాల్లో పలుచోట్ల ప్రజలు చలిమంటలు వేసుకుంటున్నారు.ఉదయం వేళల్లో టీ దుకాణాల వద్ద జనం గుమిగూడి వేడి వేడి టీ తాగుతూ చలిని తరిమికొట్టే ప్రయత్నం చేస్తున్నారు.గతంలో కంటే ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు.ముఖ్యంగా వృద్ధులు,చిన్నారులు చలితో ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు తగ్గడంతో ఇళ్లలోనూ చలి ప్రభావం కనిపిస్తోంది.దీంతో ప్రజలు ఉన్ని దుస్తులు,స్వెట్టర్లు,దుప్పట్లు వినియోగిస్తున్నారు.మరోవైపు పశువులపై కూడా చలి ప్రభావం పడకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.చలి తీవ్రత నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు సూచిస్తున్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు తెల్లవారుజామున,రాత్రి వేళల్లో చల్లటి వాతావరణానికి దూరంగా ఉండాలని చెబుతున్నారు.వెచ్చని దుస్తులు ధరించాలని,చల్లటి గాలులు నేరుగా శరీరానికి తగలకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు.చలి తీవ్రత మరింత పెరిగితే సాధారణ జనజీవనంపై ప్రభావం పడే అవకాశం ఉండటంతో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి న అవసరం ఉంది.

## ఫ్యాషన్,ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సులతో మెరుగైన అవకాశాలు

**.. విద్యార్థినుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించాలి.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**.తంగళ్లపల్లి,ప్రభాతవార్త..**

ఫ్యాషన్, ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సులు, వివిధ వృత్తివిద్యా కోర్సుల ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు భవిష్యత్ లో పొందవచ్చని, విద్యార్థినీల్లో సృజనాత్మకతను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.తంగళ్లపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ, ఫైన్ ఆర్ట్స్ కళాశాలను కలెక్టర్ సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాఫ్ రూమ్,తరగతి గదులు, కిచెన్,ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను వివిధ మోలిక సదుపాయాలను,వసతులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారీ తీరును పరిశీలించి, నిర్దేశిత మెనూ పాటిస్తూ భోజనం అందించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థినులు నేర్చుకుంటున్న అంశాలు, కోర్సు ద్వారా భవిష్యత్తులో అందుబాటులో ఉండే అవకాశాల గురించి ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ



విద్యార్థినులు తమలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా రోజూ తరగతులకు హాజరవుతూ, క్రమశిక్షణతో విద్యలో రాణించి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.కళాశాలలో ఇంటీరియర్, ఫ్యాషన్ డిజైనింగ్, ఫోటోగ్రఫీ !! డిజిటల్ ఇమేజింగ్ కోర్సులు ఉన్నాయని అధ్యాపకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు..ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత విద్యతో పాటు వృత్తిపరమైన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థినులకు సూచించారు.విద్యార్థినులు తమ లక్ష్యాలను సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు..

## ఆలయంలో ప్రత్యేక పూజలు

**జగ్గారావుపల్లెలో అంగన్వాడీ కేంద్రం, బాబాజీ నగర్‌లో కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన కేటీఆర్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని జగ్గారావుపల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం బాబాజీ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు.అనంతరం చిన్న బోనాలలోని శ్రీ రుక్మిణి వేణుగోపాలస్వామి దేవాలయంలో నిర్వహించిన 11వ వార్షికోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతీయస్థాయి క్రీడాకారిణికి కేటీఆర్ అభినందనలుజాతీయస్థాయిలో క్రీడా రంగంలోని వివిధ



విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటిన క్రీడాకారిణిని కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఆమెను శాలువాతో సత్కరించి, క్రీడారంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ జిల్లాకు పేరు తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు కుటుంబాని కిపరామఖ్నటీవల అనారోగ్యంతో మృతి చెందిన కౌన్సిలర్ కల్లూరి రాజు తల్లి మృతిపట్ల కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, చక్రపాణి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సత్తు శ్రీనివాస్ రెడ్డి.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.చైర్మన్‌గా సత్తు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్ నియమితులయ్యారు .డైరెక్టర్లుగా ధాకురి మాధవ రెడ్డి,దర్మారెడ్డి హారిక,కొత్త రవీందర్,స్వర్గం రాజు,షేక్ ఇక్బాల్,ఎలుక తిరుపతి,మొగిలి సంపత్,కొమ్మిటి బాపురెడ్డి ,పయ్యావుల శ్రీకాంత్,బొండ్ల శ్రీశైలం,చేపురి లక్ష్మీ ్మకాంత్ లు నియమితులయ్యారు. నూతన పాలకవర్గానికి సిరిసిల్ల ,తంగళ్ళపల్లి ప్రజలు,రైతులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సత్తు శ్రీనివాస్ రెడ్డి.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన చైర్మన్ సత్తు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గుగ్గిళ్ల శ్రీకాంత్ తో కలిసి పదవి బాధ్యతలు స్వీకరించారు.చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతల స్వీకరణ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేసి,రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని పేర్కొన్నారు.అనంతరం రైతులు,నాయకులు నూతన పాలకవర్గానికి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**రూ.ఐదు లక్షల చెక్కు అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చెక్కును జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన వెంగల వెంకటేశం ఇటీవల మరణించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యుల ఆర్థిక ఇబ్బందులు గమనించి.. రాష్ట్ర ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం మంజూరయ్యాయి .ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం వెంగల వెంకటేశం భార్య సులోచన కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు అయిన రూ.ఐదు లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి వెంగల సులోచన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ఉమారాణి తదితరులు ఉన్నారు.

## డిసెంబర్ 15లోపు సమస్యలు పరిష్కరించాలి

**లేకుంటే సమ్మెలోకి వెళ్తాం.. ఆశా వర్కర్ల హెచ్చరి**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు తగిన వేతనాలు కల్పించడంతో పాటు పెన్షన్ సౌకర్యం అమలు చేయాలని కోరారు. అర్హులైన ఆశా వర్కర్లకు కూడా గృహ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. .ప్రభుత్వం స్పందించి డిసెంబర్ 15వ తేదీలోపు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగుతామానీ ఆశా వర్కర్లు తెలిపారు.

# మహిళలు, బాలల రక్షణకు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ల పోస్టర్ ఆవిష్కరణ



**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** మహిళలు,బాలల రక్షణ,భద్రతకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్ల పోస్టర్‌ను సోమవారం జగిత్యాల జిల్లా న్యాయస్థానంలో ఆవిష్కరించారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సి.రత్న పద్మావతి,ఒకటవ అదనపు జిల్లా జడ్జి సునీత రవీంద్ర రెడ్డి,సీనియర్ సివిల్ జడ్జి సి. నాగేశ్వరరావు,ఒకటవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జానకి చేతుల మీదుగా ఈ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ మహిళలు, బాలలపై జరిగే హింస,వేధింపులు,గృహహింస, బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు,అక్రమ రవాణా తదితర సమస్యల నుంచి రక్షణ పొందేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.బాలల సహాయానికి 1098,మహిళల సహాయానికి 181, మహిళా పోలీస్ హెల్ప్‌లైన్‌కు 1091,అత్యవసర పోలీస్ సహాయానికి 112, సైబర్ నేరాల ఫిర్యాదులకు 1930,ఉచిత న్యాయ సహాయం కోసం నల్సా హెల్ప్‌లైన్ 15100,అంబులెన్స్ సేవలకు 108, అగ్నిమాపక సేవలకు 101 నంబర్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. బాధితులు తమ సమస్యలపై మౌనంగా ఉండకుండా సంబంధిత హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించి తక్షణ సహాయం పొందాలని కోరారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో, ముఖ్యంగా బలహీన అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు న్యాయ సేవాధికార సంస్థ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ మిర్జా షఫీ, సూపరింటెండెంట్లు ఆర్.శ్రీనివాస్,సి.నంద కిశోర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె.చంద్ర మోహన్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఆర్.విజయ్ కృష్ణ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్‌లో కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్19 బాస్కెట్‌బాల్ బాలికల విభాగంలో జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని శ్రీవాణి అద్భుత ప్రతిభ కనబరిచి తృతీయ స్థానం సాధించింది.కాలేజీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న శ్రీవాణి,రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి పాఠశాలకు మంచి పేరు తెచ్చిపెట్టింది.ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపల్ డి.సరితా దేవి,వైస్ ప్రిన్సిపల్ కె.నాగేష్, పీడీలు అజీమ్, వినీత్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని,భవిష్యత్తులో మరిన్నిన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## మూఢనమ్మకాలపై ఎన్ఎస్ఎస్ సమరభేరి..

### శాస్త్రీయ ప్రదర్శనలతో అవగాహన

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో జగిత్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా సోమవారం పలు సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు.సాంఘిక సమానత్వ సేవా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేశ్ ఆధ్వర్యంలో మూఢనమ్మకాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మంత్రాలు,తంత్రాలు,చేతబడులు వంటివాటి వెనుక ఎలాంటి అతీంద్రియ శక్తులు లేవని శాస్త్రీయ ప్రదర్శనల ద్వారా వివరించారు. మూఢ నమ్మకాలు సమాజాన్ని అభివృద్ధి పథం నుంచి వెనక్కి నెడతాయని, భయాన్ని వీడి శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని అలవర్చుకోవాలని నరేశ్ కోరారు.విజ్ఞానంతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం నిర్వహించి గ్రామంలోని పలు వీధులను శుభ్రపరిచారు.గ్రామస్థుల సామాజిక, ఆర్థిక స్థితిగతులు,వారు ఎదుర్కొంటున్న సమస్యలు,వాటి పరిష్కార మార్గాలపై సర్వే నిర్వహించి వివరాలు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల కవిత స్వామిరెడ్డి,ఉపసర్పంచ్ ఎడమల సత్తిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొట్టాల తిరుపతిరెడ్డి,అధ్యాపకులు ఆయేషా,అతియా, రాగలహరి,లైబ్రేరియన్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో చిక్కుకున్న బాధితుడు

### అర్ధరాత్రి వేళ పోలీసుల తక్షణ సహాయం

### మొబైల్‌లో బ్యాలెన్స్ లేకున్నా 112కు సమాచారం..

### వెంటనే స్పందించి బాధితుడిని రక్షించిన బ్లూకోట్ కానిస్టేబుల్ సంపత్.. కానిస్టేబుల్ అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఆపదలో ఉన్న ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. రోడ్డు ప్రమాదంలో చిక్కుకున్న బాధితుడికి అర్ధరాత్రి వేళ తక్షణమే స్పందించి ప్రాణాపాయం నుంచి రక్షించిన బుగ్గారం పోలీస్ స్టేషన్‌కు చెందిన బ్లూకోట్ కానిస్టేబుల్ సంపత్‌ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళితే.. ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వేముల సాయికుమార్ మద్దునూర్ గ్రామం నుంచి తిమ్మాపూర్‌కు తన కారులో వెళ్తుండగా, మద్దునూర్ గ్రామ శివారులో కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గోతిలో పడిపోయింది. ఈ ప్రమాదం అర్ధరాత్రి సమయంలో జరగడంతో బాధితుడు సహాయం కోసం ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి ఏర్పడింది.ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందించేందుకు ప్రయత్నించిన బాధితుడి మొబైల్ ఫోన్‌లో తగినంత బ్యాలెన్స్ లేకపోవడంతో ఇబ్బంది ఎదురైంది. అయినప్పటికీ అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం పొందేందుకు 112కు కాల్ చేసి ప్రమాద సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న వెంటనే బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి విధుల్లో ఉన్న బ్లూకోట్ కానిస్టేబుల్ సంపత్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించి వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు.గోతిలో పడిన కారులో ఉన్న బాధితుడు వేముల సాయికుమార్‌ను గుర్తించి, అతనికి అవసరమైన తక్షణ సహాయం అందించి సురక్షితంగా రక్షించారు.అర్ధరాత్రి సమయం, నిర్మానుష్య ప్రాంతం అయినప్పటికీ విధి నిర్వహణలో అప్రమత్తతతో వ్యవహరించి బాధితుడికి అండగా నిలిచారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పందిస్తూ.. ఆపదలో ఉన్న వారికి సకాలంలో సహాయం అందించడం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో ఒక్క నిమిషం ఆలస్యం కూడా బాధితుల ప్రాణాలకు ముప్పుగా మారే అవకాశం ఉంటుందని, అలాంటి సందర్భాల్లో పోలీసుల తక్షణ స్పందన ఎంతో కీలకమని తెలిపారు. బాధితుడి నుంచి సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మానవతా దృక్పథంతో విధులు నిర్వర్తించిన కానిస్టేబుల్ సంపత్‌ను అభినందించారు.రోడ్డు ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే డయల్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మొబైల్‌లో సాధారణ కాలింగ్ బ్యాలెన్స్ లేకున్నా అత్యవసర సహాయం కోసం 112 సేవలను వినియోగించుకోవచ్చని, ప్రమాద సమయంలో బాధితులకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.





జగిత్యాల వార్త



## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు తురక సుజాత,తురక రాణి మోహన్ నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన గృహాలను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను కానుకగా అందజేసి,వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య,గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్,మాజీ సర్పంచ్ గంగారాం, నాయకులు సదానందం, తిరుపతి పాల్గొన్నారు.

## గుంతల రోడ్డు రూపంలో మృత్యువు..

### బైక్ నుండి పడి వ్యక్తి మృతి

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోతే గ్రామానికి చెందిన పిట్ట రాజు,వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 2026 నవంబర్ 15వ తేదీ ఆదివారం రోజున సాయంత్రం సమయంలో వ్యవసాయ పనుల నిమిత్తం తన ద్విచక్ర వాహన నంపై వెళ్తుండగా, మోతే గ్రామ శివారులోని స్మశాన వాటిక సమీపంలో గుంతలతో కూడిన మట్టి రహదారిపై వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో రాజు తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందాడు.మృతుడికి భార్య మంజుల,ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హాజరు తక్కువని విద్యార్థులను వేధించడం సరికాదు

### ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు హాజరు శాతం తక్కువగా ఉందనే కారణంతో వారిని వేధించడం సరికాదని,ఆ విద్యార్థులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.వై. ప్రసాద్‌కు ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాయితి శంకర్ మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లాలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరు శాతం తక్కువగా ఉందనే సాకుతో పదో తరగతి విద్యార్థులను పరీక్ష ఫీజు కట్టనివ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని,ఈ విషయాన్ని బాధితుల తల్లిదండ్రులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని,అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులందరూ పరీక్షలకు హాజరయ్యేలా వెసులుబాటు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# రేకుర్తి 22ఏ బాధితుల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా వేగంగా చర్యలు

**సీసీఎల్ఏకు సమగ్ర నివేదిక, ప్రతిపాదనలు పంపించాం**
**సమస్య పరిష్కారానికి ప్రభుత్వం, మంత్రులు, జిల్లా యంత్రాంగం సానుకూలం**
**అపోహలకు తావివ్వొద్దు..**
**బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వ కృషి**
**50 ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడమే లక్ష్యం**
**రేకుర్తి 22ఏ బాధితులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం**
**జిల్లా యంత్రాంగం చర్యలపై సంతృప్తి వ్యక్తం చేసిన బాధితులు**

కరీంనగర్,ప్రభాతవార్త ప్రతినిధి

:రేకుర్తి, విద్యానగర్ ప్రాంతాల్లో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్ల యజమానుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా జిల్లా యంత్రాంగం వేగంగా చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి అవసరమైన సమగ్ర నివేదిక, ప్రతిపాదనలను ఇప్పటికే చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ)కు పంపించామని వెల్లడించారు. బాధితులు ఎలాంటి అపోహలకు గురికావద్దని, ప్రభుత్వం, మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం ఈ సమస్య పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్నారని భరోసా ఇచ్చారు.ప్రజావాణి కార్యక్రమంలో రేకుర్తి, విద్యానగర్ ప్రాంతాలకు చెందిన 22ఏ బాధితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో బాధితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారి సమస్యలను, సాధకబాధలను ఓపికగా విని, ఇప్పటివరకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను వివరించారు. బాధితుల్లో నెలకొన్న ఆందోళనను తొలగిస్తూ, అనుమానాలను నివృత్తి చేస్తూ, సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రేకుర్తి పరిధిలోని 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్య దాదాపు 50 ఏళ్లుగా కొనసాగుతోందని తెలిపారు. ఇది ఒక్కరోజులో ఏర్పడిన సమస్య కాదని, దీని వెనుక అనేక సంవత్సరాల భూ రికార్డులు, రెవెన్యూ పరమైన అంశాలు, వివిధ శాఖలకు సంబంధించిన అంశాలు ఉన్నాయని వివరించారు. ఈ సమస్యను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.జిల్లాలో 22ఏ నిషేధిత జాబితాలో కొత్తగా ఒక్క ఎకరం భూమిని కూడా చేర్చలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రేకుర్తి భూములకు సంబంధించిన అంశాన్ని అన్ని కోణాల్లో పరిశీలించి, వాస్తవ పరిస్థితులను గుర్తించేందుకు రెవెన్యూ, మున్సిపల్, సర్వే తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన రికార్డులు సేకరించినట్లు తెలిపారు.భూములకు సంబంధించిన పాత రెవెన్యూ రికార్డులు, మున్సిపల్ రికార్డులు, సర్వే వివరాలు, వివిధ ధ్రువీకరణ పత్రాలు, భూముల కొనుగోలుదారుల వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదిక రూపొందించినట్లు వివరించారు. బాధితులకు న్యాయం జరిగేలా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్తులో వారి వారసులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారంపర్యంగా భూహక్కులను అనుభవించేలా పరిష్కార మార్గాలను ప్రతిపాదిస్తూ సీసీఎల్ఏకు నివేదిక పంపించినట్లు వెల్లడించారు.సీసీఎల్ఏ నుంచి ప్రభుత్వానికి నివేదిక.. శాశ్వత పరిష్కారంపై ఆశాభావంజిల్లా యంత్రాంగం పంపిన నివేదికను సీసీఎల్ఏ పరిశీలన అనంతరం ప్రభుత్వానికి, అవసరమైన న్యాయపరమైన పరిశీలన కోసం న్యాయశాఖకు పంపించే ప్రక్రియ ఉంటుందని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ స్థాయిలో అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగం తనవంతు కృషి



చేస్తోందని తెలిపారు.ఈ సమస్య పరిష్కారం కోసం అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా నివేదిక రూపొందించారని, జిల్లా నుంచి పంపిన నివేదిక కేవలం 15 రోజుల్లోనే సీసీఎల్ఏ స్థాయిలో తదుపరి పరిశీలన కోసం ముందుకు వెళ్లిందని వివరించారు. సమస్య పరిష్కారంపై ప్రభుత్వం చూపుతున్న చొరవకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ సమస్య పరిష్కారానికి జిల్లా యంత్రాంగంతో ఈ అంశంపై చర్చిస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, ప్రజాప్రతినిధులు రేకుర్తి 22ఏ బాధితుల సమస్య పట్ల సానుకూల వైఖరితో ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా ఈ భూములను కొనుగోలు చేసిన వారిలో మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన వారు అధికంగా ఉన్నారని, వారి ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కోర్టు సమస్యల పరిష్కారంపైనా ప్రత్యేక దృష్టి22ఏ భూములకు సంబంధించి వివిధ న్యాయస్థానాల్లో ఉన్న కేసులు, న్యాయపరమైన అంశాల పరిష్కార దిశగా కూడా జిల్లా రెవెన్యూ యంత్రాంగం అవసరమైన చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. అన్ని రికార్డులను సమగ్రంగా పరిశీలించి, న్యాయపరమైన చిక్కులు తొలగించేలా సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు.ఈ సమస్యకు తాత్కాలిక ఉపశమనం కల్పించడం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో బాధితులు మళ్లీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా శాశ్వత పరిష్కారం చూపించాలన్నదే జిల్లా యంత్రాంగం సంకల్పమని స్పష్టం చేశారు. ఇందుకోసం అన్ని శాఖల అధికారులు సమిష్టి బాధ్యతతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా రెవిన్యూ శాఖ అధికారులు సిబ్బంది పరిపూర్ణ నివేదిక తయారీకి అత్యుత్తమ సహకారం అందించారని తెలిపారు.అపోహలు వద్దు.. బాధితులకు న్యాయం జరిగేలా కృషిరేకుర్తి 22ఏ భూముల విషయంలో కొంతమంది వ్యక్తులు, వివిధ వేదికల ద్వారా వ్యక్తం చేస్తున్న సందేహాలు, అపోహల పట్ల బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ సూచించారు. సమస్యకు సంబంధించిన వాస్తవాలను, ఇప్పటివరకు తీసుకున్న చర్యలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తామని చెప్పారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం బాధితుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని అంశాలను పరిశీలిస్తోందని, నిబంధనలకు అనుగుణంగా న్యాయం జరిగేలా కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.సంతృప్తి వ్యక్తం చేసిన బాధితులుజిల్లా కలెక్టర్ స్వయంగా ప్రత్యేక సమావేశం నిర్వహించి, సమస్య తీవ్రతను గుర్తించి, ఇప్పటివరకు చేపట్టిన చర్యలను వివరంగా తెలియజేయడంపై రేకుర్తి 22ఏ బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు. తమ సమస్య పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం చొరవ తీసుకోవడాన్ని స్వాగతించారు. ఉన్నతాధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు కొనసాగించాలని కలెక్టర్‌ను కోరారు.దాదాపు ఐదు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని బాధితులు వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐవీవై విద్యార్థుల ప్రతిభా విహారం.

**ఘనంగా 'టెడ్ ఎడ్ టాక్' గ్రాండ్ ఫినాలే**
**.భావవ్యక్తీకరణకు అంతర్జాతీయ వేదిక.. విద్యార్థుల వినూత్న ప్రసంగాలు**

.కొత్తపల్లి ,ప్రభాతవార్త

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి, వారి ఆలోచనలకు వేదిక కల్పించే లక్ష్యంతో స్థానిక సీతారాంపూర్ లోని ఐవీవై హైస్కూల్ ఆధ్వర్యంలో 'టెడ్ ఎడ్ టాక్' (గినిదీన్టి గ్ల్ల) గ్రాండ్ ఫినాలే ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు తమ అద్భుతమైన భావవ్యక్తీకరణ తో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్ సౌత్ రీజినల్ మేనేజర్ జి.ఆర్.ఎస్. సుధాకరన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐవీవై పాఠశాల చైర్మన్ పసుల మహేష్, కో చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథి సుధాకరన్ మాట్లాడుతూ.. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకూడదని, విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు టెడ్ ఎడ్ టాక్ వంటి వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఆలోచనలను సమాజం ముందు ధైర్యంగా వ్యక్తపరచడం అభినందనీయ మని ప్రశంసించారు.పాఠశాల చైర్మన్ పసుల మహేష్



మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి ఐవీవై పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాఠ్యాంశాల తో పాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థులకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలు, స్ఫూర్తిదాయక అంశాలపై అనర్గళంగా ప్రసంగించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. వేదికపై వారి ఆత్మవిశ్వాసం, స్పష్టమైన భావవ్యక్తీకరణ అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# రామానుజన్ గణిత ఒలంపియాడ్ కు ఎంపికైన ఆల్ఫోర్స్ స్కూల్ విద్యార్థులు




కొత్తపల్లి, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన రామానుజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు 37వ జాతీయ మ్యాథమెటిక్స్ టాలెంట్ సర్చ్ కాంపిటీషన్ లో భాగంగా నిర్వహించినటువంటి రామానుజన్ గణిత ఒలంపియాడ్ తుది దశకు ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో ఎంపికైన సందర్భంగా నిర్వహించినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒలంపియాడ్ లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో లాజికల్ థింకింగ్, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాలు మెరుగుపడతాయని వారు చెప్పారు. క్లిష్టమైన గణిత సమస్యలను సులభంగా, వేగంగా పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచుతుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రధానంగా ఇతర విద్యార్థులతో పోటీపడటం ద్వారా ఆరోగ్యకరమైన పోటీ మనస్తత్వాన్ని అలవర్చుతుందని. వివిధ స్థాయిల్లో జరిగే పోటీలలో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, గణితంలో ప్రత్యేక ప్రతిభ కలిగిన విద్యార్థులకు తమ సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశం లభిస్తుందని వారు చెప్పారు రామానుజన్ స్ఫూర్తితో గణితంలో అద్భుత ప్రతిభకు శ్రీకారం జరిగిందని గణిత ప్రతిభకు ప్రోత్సాహం అందిస్తుందని విద్యార్థుల విజయానికి మార్గదర్శనం అని వెల్లడించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# ప్రజావాణికి 231 దరఖాస్తులు

**పిల్లల ప్రజావాణికి 21 దరఖాస్తులు**

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త;



ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ 231( పిల్లల ప్రజావాణి దరఖాస్తులు 21 కలిపి) మంది అర్జీలు సమర్పించారు. అత్యధికంగా హౌసింగ్ కార్పొరేషన్ కు 51, మున్సిపల్ కార్పొరేషన్ కు 75 దరఖాస్తులు అందాయి.పిల్లల ప్రజావాణికి 21 బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా పిల్లల హక్కులు, పరిరక్షణ వారి సమస్యల పరిష్కారానికి సాధారణ ప్రజావాణితో పాటు పిల్లల ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక డెస్క్ లో పిల్లలు తమ సమస్యలపై ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు.అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, డీఆర్ఓ స్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు, వృద్ధులకు ఉచిత సహాయక పరికరాలు

**మంత్రి పొన్నం**

**సైదాపూర్ ప్రభాత వార్త, నవంబర్ 16**

:హుస్నాబాద్ నియోజకవర్గంలోని 7 మండలాలు, మున్సిపాలిటీలో దివ్యాంగులు, వృద్ధులకు ఉచిత సహాయక పరికరాల పంపిణీ కోసం అలింకో, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు ప్రారంభించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం మండలంలోనీ ఎంపిడిఓ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17న ఎల్కతుర్తి, 18న భీమదేవరపల్లి, 20న కోహెడ, 21న చిగురుమామిడిలో ఉచిత ఉపకరణాల ఎంపిక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామనీ. 25, 26, 27 తేదీల్లో హుస్నాబాద్ మండలం, పట్టణంలో శిబిరాలు నిర్వహించి, అనంతరం అక్కన్నపేటలో నిర్వహిస్తామన్నారు .అర్హులైన దివ్యాంగులు, వృద్ధులు శిబిరాలకు హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అవసరాన్ని బట్టి కృత్రిమ కాళ్లు, చేతులు, వినికిడి యంత్రాలు, చంక కర్రలు, చేతి కర్రలు, వీల్‌చైర్లు, మూడు చక్రాల బండ్లు ఉచితంగా అందజేస్తామన్నారు .హుస్నాబాద్ నియోజకవర్గంలో 100 శాతం అర్హులైన వారందరికీ సహాయక పరికరాలు అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. అర్హులను గ్రామాల నుంచి శిబిరాలకు తీసుకువచ్చి, పరీక్షల అనంతరం తిరిగి గ్రామాలకు చేర్చే బాధ్యతను అధికారులు, ప్రజాప్రతినిధులు తీసుకోవాలని సూచించారు.ఇప్పటికే అర్హులైన వారందరికీ 7 రకాల పెన్షన్లు మంజూరు చేశామని, హుస్నాబాద్ నియోజకవర్గంలో 5 వేలకుపైగా కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అర్హత ఉండి



పెన్షన్ రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని, విచారణ జరిపి అర్హులైతే పెన్షన్ మంజూరు చేస్తామన్నారు.360 డిగ్రీల వెరిఫికేషన్ అనంతరం రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రాతిపదికన పెన్షన్ల పంపిణీ జరుగుతుందన్నారు. పెన్షన్లు ఇప్పిస్తామని డబ్బులు అడిగే దళారులను నమ్మవద్దని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మూడు జిల్లాల పరిధిలో నేటి నుంచే కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని, సైదాపూర్‌లో అలింకో శిబిరం జరుగుతుండగా, ఇతర మండలాల్లో పెన్షన్ల పంపిణీ జరుగుతుందని తెలిపారు. హుస్నాబాద్‌లోనూ త్వరలో ప్రత్యేకంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.దివ్యాంగులు, వృద్ధులకు సేవ చేసే అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నామని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా, డీపీవో జగదీశ్వర్, ఏ ఏం సి చైర్మన్ దొంత సుధాకర్,

## శ్రీ సాయి మానసిక దివ్యాంగ పాఠశాలలో ఘనంగా శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలు..

**.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 101 జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని సాయి మానసిక వికలాంగుల పాఠశాల నిర్వాహకులు సూత్రపు బుచ్చి రాములు ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలు నిర్వహించిన అనంతరం ఆశ్రమంలో నర్మదా బాన లింగేశ్వర స్వామి వారికి అభిషేకము, సత్యసాయి భజన నిర్వహించారు.అనంతరం సేవా కార్యక్రమంలో భాగంగా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సంస్థ బాధ్యులు కలిసి ఒక్క రోజుకి అన్నప్రసాద నిమిత్తం ఐదువేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సమితి కన్వీనర్ మాట్లాడుతూ స్వామి చెప్పినట్లుగా మానవసేవే మాధవ సేవ అని భావించి ప్రతి ఒక్కరు ఈ ఆశ్రమాన్ని సందర్శించి వారి వంతుగా తోచిన సహాయ సహకారాలు అందించాలని ఆశ్రమ నిర్వాహకులు చేపడుతున్న కార్యక్రమాలను చూసి దాతృత్వ గుణం ఉన్న ప్రతి ఒక్కరూ ఆశ్రమానికి వారి



సహాయ సహకారాలను అందించి భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్, ప్రియ, డాక్టర్ సత్యం సావిత్రి, సమితి యువజన మహిళ విభాగ్ కోర్డినేటర్ సాయి మాధురి,ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చిరాములు,శాంత స్పెషల్ టీచర్స్ కోమలత ,మానస, హైమ పతి, పిల్లల తల్లిదండ్రులు సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఇల్లందకుంపోలీసు స్టేషన్ పరిధిలో నార్కోటిక్ డాగ్‌తో విస్తృత తనిఖీలు.

**. ఇల్లందకుంట, ప్రభాతవార్త:**



ఎవరైనా నిషేధిత మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కాంత్రికుమార్ అన్నారు. సోమవారం ఇల్లందకుంట పోలీసు స్టేషన్ పరిధి లోని ఇల్లందకుంట, సీతంపేట గ్రామంలో కిరాణ షాపులు, హోటల్స్, పాన్ షాపుల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాంత్రి కుమార్ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రస్తుత సమాజంలో గంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎస్సై క్రాంతి కుమార్ వెల్లడించారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ప్రజలు పోలీసు వారికి ఇవ్వాలని ఆయన సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్న, సరఫరా చేసేవారు ఉన్న అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు. వారి వెంట పోలీసు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 9 దరఖాస్తులు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త**




:హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యలపై 9 దరఖాస్తులు అందజేశారని హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత అన్నారు. ఈ దరఖాస్తుల్లో రెవెన్యూ 04, పంచాయతీ రాజ్ 01, మున్సిపాలిటీ హుజురాబాద్ 02, విద్యుత్ శాఖ 01, విద్యాశాఖ 01 దరఖాస్తు వచ్చాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ జక్కని నరేందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దీక్షా దివస్ సభకు భారీగా తరలిరండి

**కాంగ్రెస్ ప్రభుత్వ నిరక్ష్యంతోనే రైతులకు సాగునీటి కష్టాలు**

**కాళేశ్వరం నుంచి వెంటనే నీటిని ఎత్తిపోయాలి**

**సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపు**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ఈనెల 29న కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న దీక్షా దివస్ బహిరంగ సభకు హుజురాబాద్ నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం హుజురాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లు, జన సమీకరణ, మండలాలు, గ్రామాల వారీగా నాయకులు, కార్యకర్తలకు అప్పగించాల్సిన బాధ్యతలపై ఆయన విస్తృతంగా చర్చించారు. దీక్షా దివస్ కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసే సందర్భమని, ప్రతి గ్రామం నుంచి సమన్వయంతో కదిలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోని సాగునీటి పరిస్థితులపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కరువు అని రైతులు భావిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.లానినో ప్రభావం పేరుతో రైతుల కష్టాలను పక్కదారి పట్టించలేరని, కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సక్రమంగా నీటిని



ఎత్తిపోయకపోవడం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తుచేశారు. రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ దిలీప్, వైస్ చైర్మన్ జావీద్, ప్యాక్స్ చైర్మన్లు సంపత్ రావు, కొండల్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, గందె శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్లు బాలకిషన్ రావు, సత్యనారాయణ రావు, మాజీ జడ్పీటీసీలు నవీన్, లక్ష్మణ్ రావు, సాదవ రెడ్డి, మాజీ ఎంపీపీలు తిరుపతి రెడ్డి, వెంకటేష్, సీనియర్ నాయకులు తిరుపతి రావు, సత్యనారాయణ రావు, ఇంద్రసేనా రెడ్డి, రంజిత్, లక్ష్మణ్ రావు, వెంకట్ రెడ్డి, మల్లా రెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన లయోలా కాలేజ్ విద్యార్థులు..

**.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డును సోమవారం హైదరాబాద్ (సికింద్రాబాద్) లోని అల్వాల్ లయోలా కాలేజ్ విద్యార్థులు సందర్శించారు. విద్యార్థులు లయోలా కాలేజీ అల్వాల్, సికింద్రాబాద్ (హైదరాబాద్ ) నుండి జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ తీసుకోవడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో జరుగుచున్న క్రయవిక్రయాలను పరిశీలించి అధ్యయనం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న,సదానందం మార్కెట్ కార్యదర్శి ఆర్.



మల్లేశం, మార్కెట్ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలము లో నీ కనపర్తి, బ్రాహ్మణపల్లి,మామిడాల పల్లి ,ఇప్పలపల్లి గ్రామాల్లో సోమవారం డి అర్ డి ఎ ఆధ్వర్యములో ఐకెపి కొంగోలుకేంద్రాలు ప్రారంభించబడ్డాయి.ఈ కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు మండల కుమార స్వామి,కోమల్ రెడ్డి,చంద్ర మోళి,ఉమా లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమములో ఎ పి ఎం సుధాకర్, సి సి లు ఘనాశ్యం,ఆనంద్,తిరుపతి ,పద్మ తో పాటు మహిళా సమైక్య సంఘాల సభ్యులు,హమాలీ లు,రైతులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు విస్తృత ప్రచారం కల్పించాలి

## కలెక్టర్లకు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలు

## డిసెంబర్ 11 నుంచి 22 వరకు పోటీలు..

### 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి క్రీడాకారుల రాక

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ తొలిసారిగా ఆతిథ్యం ఇవ్వనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 నిర్వహణను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్లకు సూచించారు. దేశవ్యాప్తంగా తెలంగాణకు గుర్తింపు వచ్చేలా అన్ని జిల్లాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజలు, విద్యార్థులు, యువతను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేయాలని ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ.వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ.సోని బాలాదేవితో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష ఐడీఓసీ నుంచి పాల్గొన్నారు. ఖేలో ఇండియా కార్యక్రమంపై ప్రతిరోజూ వార్తాపత్రికల్లో ప్రత్యేక కథనాలు, వ్యాసాలు ప్రచురించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రారంభోత్సవాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. పట్టణాల్లో ముఖ్యమైన ప్రాంతాల్లో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయడంతో పాటు క్రీడా వేదికలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ప్రధానమంత్రి కూడా హాజరుకానున్నందున ప్రతి ఏర్పాటును జాగ్రత్తగా పర్యవేక్షించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా చూడాలని స్పష్టం చేశారు.యువతను క్రీడల వైపు మళ్లించడమే లక్ష్యంరాబోయే నెల రోజులు తెలంగాణకు కీలకమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేర్కొన్నారు. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌తో పాటు ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణకు సన్నద్ధం కావాల్సి ఉందని, అన్ని జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. హైదరాబాద్‌తో పాటు ఖమ్మం, హనుమకొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పోటీలు జరగనున్నట్లు తెలిపారు. యువత మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాలకు



దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ప్రతి గురుకుల పాఠశాల, విద్యాసంస్థకు ఈ క్రీడల గురించి తెలియజేయాలని, విద్యార్థులు, యువత భాగస్వామ్యంతో టార్చ్‌లైట్ ర్యాలీలు నిర్వహించి క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణ కోసం జిల్లాలకు ఇప్పటికే రూ.5 లక్షలు విడుదల చేశామని, మరో 15 రోజుల్లో అదనంగా రూ.5 లక్షలు అందిస్తామని తెలిపారు. జిల్లాల అవసరాలను బట్టి మరిన్ని నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు.29 క్రీడా విభాగాల్లో పోటీలుడిసెంబర్ 11 నుంచి 22 వరకు 12 రోజుల పాటు ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహించనున్నట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ.వాణీ ప్రసాద్ వెల్లడించారు. దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, వివిధ సంస్థల జట్ల నుంచి 6,000 మందికి పైగా యువ క్రీడాకారులు, 1,800 మంది సహాయక సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. మొత్తం 29 క్రీడా విభాగాల్లో పోటీలు జరగనుండగా, 27 పతక క్రీడలు, 2 ప్రదర్శన క్రీడలు ఉంటాయని వివరించారు. సాఫ్ట్‌బాల్‌ను కొత్తగా పతక క్రీడగా చేర్చినట్లు చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నీలమణిని అధికారిక మస్కట్‌గా ఎంపిక చేశామని, కాకతీయ కళాతోరణం, హుస్సేన్ సాగర్ బుద్ధ విగ్రహం, గాంధీ టవర్, తంగేడు పువ్వు చిహ్నాలతో లోగో రూపొందించామని వివరించారు. హైదరాబాద్‌లోని వివిధ వేదికలతో పాటు హనుమకొండలో అథ్లెటిక్స్, కరీంనగర్‌లో జూడో, ఖమ్మంలో ఆర్చరీ, నిజామాబాద్‌లో టేబుల్ టెన్నిస్, మహబూబ్‌నగర్‌లో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా యువజన, క్రీడల అధికారి సురేష్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై పోరాటంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం

## పెద్దపల్లి హెల్తీ రన్-5కే పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను గుర్తించి యువత వాటికి దూరంగా ఉండాలని, ఈ విషయంపై సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. డ్రగ్స్ రహిత జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దే లక్ష్యంతో నవంబర్ 29, 2026 ఆదివారం నిర్వహించనున్న హెల్తీ రన్-5కేలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు.జిల్లాలో మాదకద్రవ్యాల వ్యతిరేక చైతన్యాన్ని విస్తరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమ పోస్టర్‌ను సోమవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. యెస్ ఫర్ లైఫ్ - సే నో టు డ్రగ్స్ నినాదంతో నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో



పాటు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా కుటుంబ సభ్యులు, స్నేహి తులు, ఇతరులకు అవగాహన కల్పించాలని సూచించారు.పరుగు, నడక కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సమాజం తన వైఖరిని చాటాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ ఉచితంగా కల్పిస్తున్నామని, విద్యార్థులు, యువతతో పాటు జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాలల భద్రత, సంక్షేమంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపు

### బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాల ప్రారంభం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** బాలల భద్రతకు భరోసా కల్పించడంతో పాటు వారి హక్కులు, సంక్షేమాన్ని పరిరక్షించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత నిర్వర్తించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బాలల రక్షణ అనేది ప్రభుత్వ శాఖలకే పరిమితం కాకుండా ప్రజల భాగస్వామ్యంతో కొనసాగాల్సిన అంశమని పేర్కొన్నారు. చిల్డ్రన్స్ డే వీక్ వేడుకల్లో భాగంగా సోమవారం పెద్దపల్లి జిల్లా ప్రజావాణి ప్రాంగణంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిగ్నేచర్ క్యాంపెయిన్, ఫోటో ఫన్ బూత్ కార్యక్రమాలను కలెక్టర్ ప్రారంభించారు. బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన సందేశంపై సంతకం చేయడంతో పాటు ఫోటో ఫన్ బూత్‌ను కూడా ప్రారంభించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, వారి సంరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నివారణ, బాలలపై జరిగే హింస, వేధింపులను నిరోధించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాలల రక్షణలో ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా కీలక పాత్ర పోషించాలని, వారి భద్రత, సంక్షేమం కోసం సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాలల హక్కులకు భంగం కలగకుండా వారి రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. చిల్డ్రన్స్ డే వీక్‌ను పురస్కరించుకుని జిల్లా బాలల సంరక్షణ విభాగం బాలల




సంక్షేమం, రక్షణ, హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల వినతులపై వెంటనే స్పందించాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్షలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశిత ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా రామగుండం మండలం వీర్లపల్లి గ్రామస్థులు తమ గ్రామం వద్ద సుమారు 40 ఏళ్ల క్రితం వర్షపు నీరు వెళ్లేందుకు 2 పైపులతో నిర్మాణం చేపట్టారని, వాటి స్థానంలో బ్రిడ్జి నిర్మించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ

# పెద్దపల్లి వార్త



## పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అవసరం

### పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడాలంటే ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కోరారు. సోమవారం నుంచి పట్టణంలోని 36 వార్డుల్లో ప్రతిరోజూ ఉదయం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. 1వ వార్డు బంధంపల్లిలో స్థానిక కౌన్సిలర్ పూరెల్ల శైలజ సుధాకర్‌తో కలిసి స్పెషల్ డ్రైవ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు పట్టణవ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను ప్రత్యేకంగా పర్యవేక్షించనున్నట్లు వివరించారు. ఇంటి నుంచి వెలువడే తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని ప్రజలకు సూచించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఇంట్లోని బోర్ల నీటిని, మున్సిపల్ నల్లాల ద్వారా సరఫరా అయ్యే నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జనార్ధన్, జూనియర్ అసిస్టెంట్ సురేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, బిల్ కలెక్టర్ వెంకటేష్, జవాన్ చిన్న, ఎలక్ట్రీషియన్ సత్యం, వాటర్ సప్లై లైన్‌మెన్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాత విచారణ జరపాలి

### రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందిన వినతులను పరిశీలించిన అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి కేసుల వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా విచారణ చేపట్టాలని, బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత బలపడేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి చోటివ్వకుండా సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

విషయాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని రామగుండం2 జనరల్ మేనేజర్‌కు కలెక్టర్ సూచించారు. అల్లిపూర్ రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన మూట రాధ తన భర్త ఎలుగు కుమార్ తనను, పిల్లలను పట్టించుకోవడం లేదని, తాను వికలాంగురాలినని పేర్కొంటూ సమర్పించిన అర్జీని సుల్తానాబాద్ తహసీల్దార్‌కు పంపించారు. చీకురాయి గ్రామానికి చెందిన దుబ్బాకుల శారద నిరుపేద కుటుంబానికి చెందిన దివ్యాంగురాలినని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరగా, పీడీ హౌసింగ్‌కు అర్జీని పంపించారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో
# కోర్టును త్వరగా ప్రారంభించాలి

**రాష్ట్రవ్యాప్తంగా 200 కోర్టులు మంజూరు**

**జిల్లాకు 7కోర్టులు మంజూరి**

**ఏడు కోట్ల నిధులు కూడా మంజూరి?**

**ప్రజావాణిలో కోరిన లాయర్ల బృందం**

**చొప్పదండి,ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పరిపాలన సౌలభ్యం, కేసుల సత్వర పరిష్కారణ నేపథ్యంలో స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్న చొప్పదండి నియోజకవర్గం లో ఒక్క కోర్టును కూడా మంజూరు చేయలేదని ప్రస్తుతం చొప్పదండి నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును వెంటనే ప్రారంభించాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ను కట్టెకోల లక్ష్మణ్, రామగిరి శ్రీనివాస్, గుడిపాటి సత్యం రెడ్డి, దనుకా రాజశేఖర్ రావు లాయర్ల బృందం కోరింది. కరీంనగర్ జిల్లాకు కేటాయించిన ఏడు కోర్టులలో చొప్పదండి నియోజకవర్గం కేంద్రానికి ఒక కోర్టును కేటాయించడం జరిగిందని, త్వరగా కోర్టును ప్రారంభించినట్లయితే చుట్టు ప్రక్కల మండలాల ప్రజలకు కూడా సత్వర న్యాయం జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే హైకోర్టు అధికారులు విజిలెన్స్ రిపోర్టును ఆర్ ఓ సి నెంబర్. 272/ఇ1/2026 తేదీ మార్చి 9, 2026 ఆదేశాల ప్రకారం పూర్తి సర్వేను చేసి చొప్పదండిలో కోర్టు ఏర్పాటు పూర్తి అనుకూలమే అంటూ లెటర్ జిల్లా నెంబర్ 1727/ఎ డి ఎం/డి సి కె/2025 తేదీ ఏప్రిల్ 28, 2026 ప్రకారం సివిల్, క్రిమినల్ కోర్ట్ జిల్లా కోర్టు చొప్పదండిలో జూనియర్ సివిల్ జడ్జెస్, జిడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఏర్పాటుకు అనుకూలమే అంటూ కరీంనగర్ బార్ అసోసియేషన్, జిల్లా కోర్టు సర్వే పూర్తి రిపోర్టును హైకోర్టుకు



నివేదిక అందించింది. ఫిబ్రవరి 28, 2026 వరకు ఈ జురిషడక్షన్ పరిధిలో 662 కేసులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. వీటి సత్వర పరిష్కారం కావాలంటే తప్పనిసరి చొప్పదండిలో కోర్టును త్వరలో ప్రారంభించాల్సిన అవసరం ఉంది. చొప్పదండి నియోజకవర్గ కేంద్రం కావడమే కాకుండా మున్సిపాలిటీ, అతిపెద్ద వ్యవసాయ మార్కెట్, దేశంలో ప్రసిద్ధి కాంచిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో నడపబడుతున్న జవహర్ నవోదయ విద్యాలయం, ప్రారంభానికి సిద్ధమైన వంద పడకల ఆసుపత్రి, అగ్నిమాపక కేంద్రం, సర్కిల్ పోలీస్ స్టేషన్ కేంద్రం, గురుకుల విద్యాలయాలు, సైనిక్ గురుకుల విద్యాలయం తోపాటు వ్యాపార వాణిజ్య కేంద్రంగా కొనసాగుతున్న చొప్పదండి నియోజకవర్గ కేంద్రానికి కోర్టు తప్పనిసరి అవసరం. ఆరు మండలాలకు నియోజకవర్గ కేంద్రం, 137 గ్రామాలతో కూడిన చొప్పదండి కేంద్రానికి సత్వరంగా కోర్టును ప్రారంభించి, సత్వర కేసుల పరిష్కారానికి మార్గం సుగమనం చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని, భవనం నిర్మాణం అయ్యేవరకు జిల్లా పరిషత్ భవనంలో నాలుగు షెటర్లతో కూడిన సముదాయం ఉన్నందున ప్రారంభించడానికి అన్ని రకాల అనుకూలంగా ఉన్నందున త్వరితగతిన కోర్టును ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.




# చొప్పదండి వార్త



## ప్రాథమిక ఆరోగ్య
# కేంద్రంలో పేషంట్లకు పండ్ల పంపిణీ

**చొప్పదండి,ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పేషంట్ల కు పండ్లు పంపిణీ చేశారు. ఈ మేరకు చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా చొప్పదండి సింగిల్ విండో డైరెక్టర్ కొట్టే చందు ఆధ్వర్యంలో చొప్పదండి ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్ల కు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజనపురం చందు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పెద్ది రాజేందర్ బొడిగే శ్రీనివాస్ గౌడ్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భూపాలపట్నం గ్రామానికి
# 36 చేయూత పెన్షన్లు మంజూరు

**చొప్పదండి,ప్రభాతవార్త:** చొప్పదండి మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 36 చేయూత పెన్షన్లు మంజూరు చేయడంతో సోమవారం గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన చేయూత పెన్షన్ల పత్రాలను అందజేశారు. భూపాలపట్నం గ్రామం పై ఉన్న ప్రేమను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అత్యధికంగా పెన్షన్లను మంజూరు చేయించి గ్రామ ప్రజల అభ్యున్నతికి కృషి చేయడం పట్ల చొప్పదండి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మునిగాల విజయలక్ష్మి చందు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిగాల సుధాకర్, సర్పంచ్ సంజీవ్, ఉప సర్పంచ్ మునిగాల నరేష్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మల్యాల శివాలయంలో భక్తుల సందడి

**మల్యాల, ప్రభాతవార్త:** కార్తిక సోమవారం సందర్భంగా మల్యాల మండల కేంద్రంలోని పురాతన ఆలయమైన శివాలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు, ఈ సందర్భంగా తెల్లవారు జాము నుండే ఆలయం లో శివపార్వతులను దర్శనానికి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి పూజలు జరిపి శ్రీ స్వామివార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో దీపాలను, ప్రాంగణంలో కూడా కార్తీక దీపాలను వెలిగించారు,



## ఎస్యూ పరిరక్షణకు
# ఐక్య ఉద్యమాలను నిర్మిస్తాం

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**యూనివర్సిటీ ముందు అఖిల పక్షం ధర్నా**

**కరీంనగర్, క్రైమ్, ప్రభాతవార్త :** శాతవాహన యూనివర్సిటీ పరిరక్షణ, అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు జక్కనపల్లి గణేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం శాతవాహన యూనివర్సిటీ గేట్ ముందు అఖిలపక్షం, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం వారు మాట్లాడారు. ప్రకృతి సిద్ధమైన ఆహ్లాదకర వాతావరణం కలిగిన శాతవాహన యూనివర్సిటీలోని మహోవృక్షాలను పెకిలించి వేస్తున్నారని, కొన్ని మీటర్ల లోతుకు తవ్వి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమానికి పాటుపడాల్సిన వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ శాతవాహన విధ్వంసానికి పాల్పడుతున్నారన్నారు. పోలీస్ పహారాలో విద్యార్థులకు తరగతులు నిర్వహించడం యూనివర్సిటీ అధికారుల నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. శాతవాహన యూనివర్సిటీ అక్రమాలపై ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు బనాయించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. యూనివర్సిటీలో మిగిలిపోయి ఉన్న పీజీ సీట్ ల భక్తికి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించకుండా చోద్యం చూస్తున్నారన్నారు. తద్వారా సీట్లన్నీ ఖాళీగా మిగిలిపోయే అవకాశం ఉందని, అర్హత కలిగిన విద్యార్థులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ విధ్వంసానికి పాల్పడుతున్న వైస్ ఛాన్సలర్, అందుకు సహకరిస్తున్న అధికారులపై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్యూ జెఎసి చైర్మన్ మహేష్, దళిత రిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల రవీందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాంపల్లి అరవింద్, ఎస్యూ అధ్యక్షుడు కేశవ్, ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ శివాజీ, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు ఓంప్రకాష్, సాయి కిరణ్, లక్ష్మణ్ సాయి, రోహిత్, శ్రవణ్, రాకేష్, ఎస్యూ ఉపాధ్యక్షుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి
# పేదలకు వరం : ఎమ్మెల్సీ ఎల్. రమణ

**26 మంది నిరుపేదలకు రూ. 4,80,500 ఆర్థిక సహాయం**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల ప్రాంతంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ సోమవారం జగిత్యాలలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యం కోసం దరఖాస్తు చేసుకున్న మొత్తం 26 మంది లబ్ధిదారులకు రూ. 4,80,500/- (నాలుగు లక్షల ఎనభై వేల ఐదు వందల రూపాయలు) విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్. రమణ గారు మాట్లాడుతూ.. రోజురోజుకూ వైద్య ఖర్చులు విపరీతంగా పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితులలో, అనుకోకుండా వచ్చే ప్రాణాంతక వ్యాధులు నిరుపేద కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని తెలిపారు. ఈ ఆర్థిక భారం నుండి పేద ప్రజలకు కొంత మేరకైనా ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. గతంలో సిఫారసులు ఉంటేనే ఈ సహాయం అందే పరిస్థితి ఉండేదని, కానీ ప్రస్తుతం పారదర్శకంగా దరఖాస్తుల ప్రక్రియ సజావుగా సాగుతోందని వెల్లడించారు. జగిత్యాల ప్రాంతంలోని నిరుపేదలకు వైద్య సహాయం అందించడంలో తమ కార్యాలయం ఎప్పుడూ ముందుంటుందని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, కోరుకంటి రాము,తోట హరీష్ ,మాజీ జెడ్పిటిసి కొలముల రమణ, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు, వాళ్లేం మల్లేశం,సర్పంచులు ఆకుల రమేష్,భాస్కర్ పట్టణ మండల పార్టీ అధ్యక్షులు అయిల్నేని వెంకటేశ్వర్ రావు,బర్కం మల్లేష్ ,తేలు రాజు,తురగ శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శులు అల్లాల ఆనంద్ రావు,కొండపల్కల రత్నాకర్ రావు,అనంతుల గంగారెడ్డి, వల్లకొండ మహేష్, నాయకులు వొళ్ళాల గంగాధర్, వనమాల నిరంజన్, కుడిక్యాల సర్వేశ్వర్, పోట్టవత్తిని చక్రపాణి, ప్రశాంత్, ప్రసాద్, రామాంజనేయులు, యూత్ మహేష్,రమేష్ ప్రశాంత్ రావు,ఎనుగంటి రవి, కునుమల్ల రాజం,సాగి తిరుపతిరావు,పుదరి వేణు,గంగిపెల్లి వేణుమాధవ్, గంగిపెల్లి శేఖర్, పెండం గంగాధర్, చెని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం రైతులకు పంట నష్టపరిహారం అందించాలి.

.ప్రభాత వార్త కోనరావుపేట

వరి, పత్తి పంటలు నష్టపోయిన రైతులకు వరికి ఎకరానికి రూ.30 వేలు, పత్తికి ఎకరానికి రూ.50 వేలు పరిహారం ఇవ్వాలని వేములవాడ నియోజకవర్గ సీపీఐ పార్టీ ఇంచార్జ్ కడారి రాములు అన్నారు సోమవారం .కోనరావుపేట మండల కేంద్రంలో రైతుల సమస్యలపై ఆయన మాట్లాడుతూ పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని, పోడు స్థలాల్లో వ్యవసాయం చేస్తున్న రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని అన్నారు.గతంలో రైతుల వద్ద తక్కువ ధరకు కొన్న ధాన్యాన్ని నేడు ధరలు పెరగడంతో అధిక ధరలకు అమ్ముతున్నారని, ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలని అన్నారు. వడ్లు, పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పండించిన పంటను అమ్ముకునే



విధంగా చూడాలని కోరారుకొనుగోలు కేంద్రాల్లో మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడంలో కాలయాపన చేస్తున్నారని, ప్రభుత్వం నేరుగా కొని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండల సీపీఐ నాయకులు బొల్లె బాబు, రొడ్డ దుర్గయ్య, కోలకాని రామస్వామి, బోయిన శంకరయ్య, బాపిరెడ్డి, ఎల్లయ్య, శివరాత్రి దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ పాండ్స్ పథకం ప్రారంభించిన సర్పంచ్

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండలకేంద్రంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా ఫామ్ పాండ్ పనులను గ్రామ సర్పంచ్ గండి నారాయణ సోమవారం పొలం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫామ్ పాండ్‌ల నిర్మాణంతో భూమిలో నీటి నిల్వ సామర్థం పెరుగుతుందని తెలిపారు. వర్షపు నీటిని పొలాల్లోనే నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలమట్టం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా బోరుబావుల్లో నీటి లభ్యత మెరుగుపడి పంటలకు సాగునీటి ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. పొలాల నుంచి వచ్చే వర్షపు నీటిని ఫామ్ పాండ్‌లో నిల్వ చేసుకోవడం ద్వారా నీటిని సమర్థంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. భూగర్భ జలాలు పెరగడంతో పచ్చదనం విస్తరించే అవకాశం ఉంటుందని అన్నారు. భూమి



విస్తీర్ణం బట్టి రెండు రకాల గుంతలు నిర్మించుకోవచ్చని, దాదాపు రూ. 80 వేలతో 12!!12 మీటర్ల గుంత రెండు గుంటలలో అలాగే రూ. 4 లక్షలతో 20!!20 మీటర్ల గుంత ఐదు గుంటలలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ప్రభుత్వమే భరిస్తుందని, ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్,ద్యావాల రవి, పోగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి నాలుగు వినతులు

!సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: ఎంపీడీవో శ్రీనివాస్

వేములవాడ రూరల ప్రభాత వార్త :

వేములవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తూ వినతిపత్రాలు సమర్పించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం నాలుగు దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఆయా దరఖాస్తులను స్వీకరించిన ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం



ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని, అందిన వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీలతతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

చందుర్తి/ ప్రభాతవార్త

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని గణంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మన పనులు మనమే బాధ్యతగా నిర్వహించుకోవాలని, మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలని, మన నిర్ణయాలను మనమే తీసుకోవాలనేదే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, క్రమ శిక్షణను, బాధ్యతాయుత ప్రవర్తన



పెంపొందుతుందన్నారు ఉపాధ్యాయులు సాయంత్రం జరిగిన ముగింపు సమావేశంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## తహసీల్దార్‌కు సర్పంచ్‌ల అభినందనలు!

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



వేములవాడ రూరల్ మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీలతను సోమవారం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించి నూతన బాధ్యతలపై హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ సంబంధిత సమస్యలు, రైతుల భూ సమస్యలను సర్పంచ్‌లు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ సహకరించాలని కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ శ్రీలత మాట్లాడుతూ..



గ్రామాల అభివృద్ధికి, ప్రజల రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి సర్పంచ్‌ల సహకారంతో పూర్తిస్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, లింగంపల్లి సర్పంచ్ సామ తిరుపతిరెడ్డి, వట్టెంల సర్పంచ్ రంగు వెంకటేశం గౌడ్, చెక్కపల్లి సర్పంచ్ అడ్డిక లక్ష్మీ శ్రీనివాస్, అచ్చన్నపల్లి సర్పంచ్ నమలకొండ శంకర్, ఫాజిల్‌నగర్ సర్పంచ్ లక్ష్మి తశేఖర్, వెంకటంపల్లి సర్పంచ్ అవునూరి లక్ష్మి, ఉపసర్పంచ్ వెలిశాల మల్లేశంతో పాటు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన సర్పంచ్‌లు కూడా పాల్గొని తహసీల్దార్‌కు అభినందనలు తెలిపారు. వారిలో మర్రిపల్లి సర్పంచ్ లాస్య ప్రణీత్, హనుమాజీపేట సర్పంచ్ మధు, బొల్లారం సర్పంచ్ సౌజన్యమల్లికార్జున్, ఎదురుగట్ల సర్పంచ్ సంధ్యతిరుపతి, తుర్కాష్‌నగర్ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.




## రైతు సంక్షేమానికి కృషి చేస్తాం

మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి

చందుర్తి: ప్రభాతవార్త



రైతు సంక్షేమానికి కృషి చేస్తామని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు. చందుర్తి మండలంలో కిష్టంపేట. జోగాపూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లు ఎగోలపు శ్రీనివాస్. గసికంటి ప్రభాకర్. ఏపీఎం కళ్యాణి. వ్యవసాయ అధికారి దుర్గారాజు. సర్పంచులు మోకనపల్లి దేవరాజు. సహనాజ్. ఉపసర్పంచి గంట మల్లేశం ప్రజా ప్రతినిధులు. రైతులు పాల్గొన్నారు.

## పేదలకు సీఎంఆర్ఎఫ్ అండ.

.60 మంది లబ్ధిదారులకు రూ.17.40 లక్షల చెక్కుల పంపిణీ..

వేములవాడ ప్రభాతవార్త:



ఆపద సమయంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన 60 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ.17.40 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు బోయిన్ పల్లి మండలం కు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రాక

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని కొత్తపేట గ్రామానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రానున్నట్లు మండల అధికారులు తెలిపారు.కొత్తపేట లో నూతనంగా మంజూరు అయిన పెన్షన్ లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

## గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం నాయకులు నాగుల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వం నష్టపరిహారం పెంచి గీత కార్మికుల ను ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఎంపీడీవో శైలజ రాణి**

**రామగిరి ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ను ప్రజలు సద్విని చేసుకోవాలని ఎంపీడీవో శైలజ రాణి పిలుపునిచ్చారు. సోమవారం రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం ఎంపీడీవో శైలజ రాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బద్రి శైలజా రాణి మాట్లాడుతూ ఈ నెల 19 వ తేది నుండి అన్ని గ్రామ పంచాయతీ పరిధులలో " ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా " పథకం గురించి అవగాహనా కల్పించడం జరుగుతుందని ముఖ్యంగా ఈ పథకం నకు 18 సంవత్సరాలనుండి 59 సంవత్సరాల వరకు అర్హులని కుటుంబం నకు సంభందించిన రిజిస్ట్రేషన్ కు సంబందించి ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు తీసుకొని రావాలనిఈ పథకం క్రింద 5.00 లక్షల వరకు ఇన్సూరెన్స్ పాలసీ వర్తిస్తుందని,కుటుంబ సభ్యులకు నామినీ గా చేర్చుకొనే సదుపాయం కలదని కావున రామగిరి మండలం లోని ప్రతీ కుటుంబం "ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా "పథకం ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, వేణు, స్వప్న, ప్రేమలత, వెంకటేష్, ఎండి నజ్మా, సంతోష్, కిరణ్, రత్నాకర్, రాకేష్, ప్రదీప్, ఆసియా నిషాతు, రమేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## పీజీటీ కామర్స్ అవర్లి బేస్డ్ టీచర్ పోస్టు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**దర్యాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. కేసరి సంతోష్ కుమార్**

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలం దర్యాపూర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో పీజీటీ కామర్స్ విభాగానికి అవర్లి బేస్డ్ టీచర్ (హెచ్‌బీటీ) పోస్టు ఖాళీగా ఉందని, అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ తెలిపారు. 2026 27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక గంటల ఒప్పంద ప్రాతిపదికన పోస్టును భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఎం.కామ్, బి.ఎడ్ అర్హతలు తప్పనిసరిగా ఉండాలని, 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు బోధించగల సామర్థం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హతల జిరాక్స్ పత్రాల సెట్‌ను సమర్పించడంతో పాటు పాఠశాలలో డెమో ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20 (శుక్రవారం) చివరి తేదీ కాగా, డెమోకు నవంబర్ 20, 21 తేదీలను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం దర్యాపూర్ మోడల్ స్కూల్‌లో సంప్రదించాలని సూచించారు.

## రామ్ కుమార్ లేని లోటు పూడ్చలేనిది

**మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్**

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

మంథని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో నిర్వహించిన సీనియర్ జర్నలిస్టు కీ.శే. పెండ్యాల రామ్ కుమార్ సంతాప సభకు విశేష స్పందన లభించింది. ఆదివారం రాత్రి మంథని పట్టణంలోని గాంధీ చౌక్ లో నిర్వహించిన ఈ సభకు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.రామ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించన .అనంతరం మాట్లాడుతూ రామ్ కుమార్ ని కోల్పోవడం మంథనికి, జర్నలిస్టు లోకానికి తీరని లోటని అన్నారు. విద్యార్థి దశ నుంచి సామాజిక ఉద్యమాల్లో ముందుండి, ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపిన గొప్ప మనిషి అని కొనియాడారు. ఆయన లేని లోటు ఎన్నటికీ పూడ్చలేనిదని ఆయన కుటుంబానికి అండగా ఉంటామన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ రామ్ కుమార్ జర్నలిస్టు ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ మాట్లాడుతూ, రామ్ కుమార్ జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆయన కుటుంబానికి ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు రామ్ కుమార్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వంశీ, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, మాజీ ఎంపీపీ కొండ శంకర్, ప్రముఖ న్యాయవాది కేతిరెడ్డి రఘూత్తమ్ రెడ్డి, విద్యార్థి యువత అధ్యక్షులు కొండేల మారుతీ, మాజీ సింగల్ విండో చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం అంజి బాబు, కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్ట్ లు కొమురోజు మారుతీ, కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాష్, కంది కృష్ణరెడ్డి, ఆర్ల బాపు, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, దొరగొర్ల రవీందర్, కేసారపు రవి, బండారి సమ్మయ్య సభ్యులు, పాత్రికేయులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విధులలో చేరిన ఇంచార్జ్ విద్యుత్ ఏ.ఈ సంతోష్ రెడ్డి

**రామగిరి ప్రభాతవార్త**

రామగిరి మండలం విద్యుత్ ఇన్చార్జి ఏ.ఈ గా కే.సంతోష్ రెడ్డి సోమవారం విధులలో చేరారు. రత్నాపూర్ సబ్ స్టేషన్ లోని విద్యుత్ కార్యాలయంలో మంథని విద్యుత్ డి.ఈ వి.ప్రభాకర్ సమక్షంలో ఆయన విధులలో చేరారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా విధులు నిర్వహించాలని డి.ఈ సూచించారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది డి.ఈ ని, ఇన్చార్జి ఏ.ఈ ని సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం ఏ.ఈ రాజేందర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మోలానా, లైన్ ఇన్స్పెక్టర్ ఉడుత భూమయ్య, నవీన్, లైన్ మెన్ బండారు శివకుమార్, రాజేందర్, ఆకుల శ్రీనివాస్, రమేష్, ఏ.ఎల్ . ఎం లు ఈశ్వర్, రాజు, కృష్ణమాచారి, బండి శ్రీనివాస్, రాకేష్, కాంట్రాక్టర్ గుండ రాదయ్య, చందన్ కుమార్ లు పాల్గొన్నారు. సెల్ ఫోన్ ఏర్పాటు చేయండి రత్నపూర్ సబ్ స్టేషన్ లో సెల్ఫోన్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కోరారు. సబ్ స్టేషన్ కు వచ్చిన డి.ఈ వేగ్గలం ప్రభాకర్ కి వినతి అంధించారు.. ఫోన్ లేక వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. దీంతో త్వరలో సెల్ ఫోన్ ఏర్పాటు చేస్తానని డిఈ హామీ ఇచ్చారు.



## పురిగిరి క్షత్రియ సంఘం అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం

**పురిగిరి క్షత్రియ ఘన సన్మానంలో రాష్ట్ర నాయకులు**

**రామగిరి ప్రభాతవార్త**

రామగిరి మండల పురిగిరి క్షత్రియ సంఘం అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఘటిక విజయ్ కుమార్ మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి అన్నారు. పురిగిరి క్షత్రియ (పెరిక) సంఘం రాష్ట్ర అధ్యక్షులు గటిక విజయ్ కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పోశం , రాష్ట్ర నాయకులు మందా లింగయ్య, సుంకరి ఆనంద్, దాసరి మల్లేశం తదితరులు మంథనిలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యేందుకు సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని పురిగిరి క్షత్రియ (పెరిక) సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మండల పెరిక సంఘం అభివృద్ధికి రాష్ట్ర నాయకులు సహాయ సహకారాలు అందించాలని, మండలంలో సంఘం సొంత కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలని మండల నాయకులు కోరారు.దీనిపై రాష్ట్ర నాయకులు స్పందిస్తూ రామగిరి మండల పురిగిరి క్షత్రియ సంఘం అభివృద్ధికి తమ పూర్తి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. తమను ఘనంగా సన్మానించిన మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దుండి మల్లేశ్, కందుల పోశం,గోవిందుల ఆనంద్, జిల్లా నాయకులు బత్తుల రమేష్, సెంటినరీ కాలనీ సంఘం అధ్యక్షులు బుగ్గే కుమార్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, కోశాధికారి కందుల సదయ్య, బుద్దే ఉదయ్, దుండే రవీందర్, చింతం కిరణ్ కుమార్, సందెల కుమార్, బుద్ధి శంకరయ్య, అంకతి నాగన్న, ఉగ్గే కొమురయ్య, కొట్టే భీమన్న, ఉగ్గే నవీన్, ప్రవీణ్,పి రమేష్,సందెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

## ముగ్గురు పేద విద్యార్థులకు రోజ్ ఫౌండేషన్ ఆర్థిక చేయుత

**రామగిరి ప్రభాతవార్త**



మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న ముగ్గురు పేద విద్యార్థులు హైద్రాబాద్ కు చెందిన రోజ్ (రాయల్ ఆర్గనైజేషన్ ఫర్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్) ఫౌండేషన్ ఆర్థిక చేయూతకు ఎంపికయ్యారు. కళాశాలలో ఫైనలియర్ జి యామిని, మూడవ సంవత్సరం చదువుతున్న టి సాయి శరణ్య, బత్తుల శ్రావణిలను ఎంపికయ్యారు. వీరికి పది వేల రూపాయల చొప్పున ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించింది. ఎంపికైన ముగ్గురు విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపాల్ బి, విష్ణువర్ధన్ సోమవారం అభినందించి చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి, అధ్యాపకులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ఆదివరాహస్వామి కళ్యాణ మహోత్సవం

**రామగిరి ప్రభాతవార్త**



పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి దేవస్థానంలో సోమవారం మాస కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామానుజచార్యులు వేద మంత్ర ఉత్సవాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఆశీర్వచనం అందజేశారు. కార్తీక మాసం కు తోడు స్వామివారి కళ్యాణ మహోత్సవం కావడంతో ఆదివారాహ క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంత రెడ్డి, ఆలయ డైరెక్టర్లు పిల్లి రాజు, బూస శ్రీనివాస్ , తీగల రాజయ్య, తిమ్మారాజు గిరిజ, సాగి శ్రీనివాస్ రావు, కొంతం శ్రీనివాస్‌తో పాటు అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కుటుంబాల్లో వెలుగులు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**



**ముత్తారం, ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇళ్లతో పేదల కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మారుపాక సుజాత మధుకర్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటికి దర్వాజాలు ఎత్తే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, గ్రామ సర్పంచ్ కొట్టె అన్నపూర్ణ ఉపేందర్ పాల్గొని మారుపాక సుజాత మధుకర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు దామ మదన్, మండల స్వర్ణకారుల అధ్యక్షుడు ఆకోజు అశోక చారి, కాంగ్రెస్ నాయకుడు మారుపాక సతీష్ పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి

**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తాం..**

**మంత్రి అడ్లూరి**

**ధర్మపురి, ప్రభాతవార్త:**

పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన నూతన చేయూత సామాజిక భద్రత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, పట్టణంలోని 15 వార్డులకు చెందిన 165 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు చేయూత పింఛన్లు అందిస్తున్నామని, ఇంకా పింఛన్లు పొందని




అర్హులకు విడతలవారీగా మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.ధర్మపురి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, పుష్కరాల అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయించి పనులు ప్రారంభించామని పేర్కొన్నారు. పట్టణానికి అవసరమైన నిధులు తీసుకువచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రసూనాంభ, పీడీడి ఆర్ డి ఏ రఘువరన్, మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి , వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం పోలీసులకు ఆర్టీఐ కమీషన్ నోటీసులు

**రెండోసారి విచారణకు ఆదేశాలు**

**నాలుగు రోజుల్లో సీసీ కెమెరాల ఫుటేజీ ఇస్తామన్న ఎస్ఐ హామీ బుట్టదాఖలు...**

**!ముగ్గురు ఎస్సై లలో బాధ్యులెవరో....**

**?బుగ్గారం ప్రభాతవార్త**

బుగ్గారం పోలీసులకు తెలంగాణ రాష్ట్ర సమాచార చీఫ్ కమీషన్ నుండి నోటీసులు జారీ అయ్యాయి. బాధితుడు అయిన సీనియర్ ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి సోమవారం విలేఖరులతో మాట్లాడారు.2022 మే 1న కొందరు దోపిడీ దారులు ఏకంగా బుగ్గారం పోలీస్ స్టేషన్ లోనే తనపై హత్యా యత్నం దాడి చేశారని ఆయన ఆరోపించారు. తన పిర్యాదు మేరకు ఐదుగురు వ్యక్తులపై అప్పటి ఎస్సై గుడికందుల సందీప్ కేసు నమోదు చేశారు. పోలీస్ స్టేషన్ లో రికార్డ్ అయిన అట్టి దాడి సన్నివేశాల సీసీటీవీ పుటేజీలను ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ప్రకారం చుక్క గంగారెడ్డి అదే రోజున పోలీసులకు దరఖాస్తు చేశారు.చట్టం ప్రకారం గడువు ముగిసినా సీసీటీవీ కెమెరాల పుటేజీ లను తనకు పోలీసులు ఇవ్వకపోవడంతో అప్పటి ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ కు చట్టబద్ధంగా మొదటి అప్పీలు చేశారు. అయినా సమాచారం ఇవ్వకపోవడంతో బాధితుడు చుక్క గంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ను ఆశ్రయించారు. గత విచారణలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ కమీషన్ ముందు విచారణకు హాజరైన ఎస్సై గోంగాటి సతీష్ నాలుగు రోజుల్లోగా సీసీటీవీ పుటేజీలు దరఖాస్తుదారునికి




అందజేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారు. చుక్క గంగారెడ్డి పిర్యాదు మేరకు తెలంగాణ రాష్ట్ర సమాచార చీఫ్ కమీషన్ మళ్ళీ ఈ నెల 17న ఉదయం: 1100 గంటలకు విచారణకు తగు సమాచారంతో సహా హాజరు కావాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ముగ్గురు ఎస్సై లలో బాధ్యులెవరో?సంఘటన జరిగిన సమయంలో కేసు నమోదు చేసిన ఎస్సై గుడికందుల సందీప్ చుక్క గంగారెడ్డి కోరిన సమాచారం సీసీటీవీ కెమెరాల పుటేజీ ఇవ్వకుండానే ఇదే సంఘటన పై అప్పటి రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో బదిలీ పై వెళ్లిపోయారని చుక్క గంగారెడ్డి ఆరోపించారు.ఆయన స్థానంలో వచ్చిన ఎస్సై తీగల అశోక్ నిందితులతో చేతులు కలిపి అవినీతి అక్రమాలకు పాల్పడి ఈ కేసును నీరు గార్చే ప్రయత్నం చేశారని చుక్క గంగారెడ్డి ఆరోపించారు.కమీషన్ ముందు విచారణకు హాజరైన ఎస్సై గోంగాటి సతీష్ కూడా సీసీటీవీ పుటేజీలు, సమాచారం ఇవ్వలేదని, ఏకంగా సమాచార చీఫ్ కమీషన్ కు ఇచ్చిన మాట కూడా తప్పారని చుక్క గంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ముగ్గురు ఎస్సై లలో మంగళ వారం జరిగే విచారణలో తెలంగాణ రాష్ట్ర సమాచార చీఫ్ కమీషన్ ఎవరిని బాధ్యులను చేస్తుందో...? ఇంతకీ బాధితునికి న్యాయం జరుగుతుందో.... లేదో...? కాస్త వేచి చూడాల్సిందే.....

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**

గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని చెందోలి గ్రామం లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను స్థానిక నాయకులతో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మండల కేంద్రానికి చెందిన గడ్డం ఎల్లారెడ్డి, బొల్లారపు గౌరమ్మ, సిరికొండ బుచ్చయ్యల కుటుంబాలను, అలాగే చందోలి గ్రామానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో జెల్లా మహేష్ మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలకు పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జెల్లా మహేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోస్కుల జలంధర్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, చందోలి పీఏసీఎస్ చైర్మన్ గాంధీ వెంకట మాధవరావు, సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్, చందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్, గొల్లపల్లి మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్, మాజీ మార్కెట్ చైర్మన్ కాంపల్లి హనుమండ్లు, వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, నాయకులు మ్యాకల లింగారెడ్డి, కోమల జలంధర్, కలకోట సత్యం, సామల వీరస్వామి, జనుప వెంకటేష్‌తో పాటు స్థానిక, మండల స్థాయి బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజలతో మంత్రి ముఖాముఖి

**తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా.. మంత్రి అడ్లూరి**

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు.పెగడపల్లి మండలం బతికపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో మంత్రి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కుల సంఘాల భవనాల నిర్మాణం, అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులు, తాగునీటి ఇబ్బందులను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.సమస్యల పరిష్కారానికి హామీప్రజల సమస్యలపై స్పందించిన మంత్రి మాట్లాడుతూ.. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి త్వరలోనే బోర్లు వేయించి నీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కుల సంఘాల భవనాల నిర్మాణంతో పాటు అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు.గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ దశలవారీగా అభివృద్ధి



కార్యక్రమాలు చేపడతామని, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు తదితర అంశాలతో పాటు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఉప సర్పంచ్ శ్యామల, నాయకులు ఎలగొండ కృష్ణ హరి, మన్నె గంగా రాజ్యం,వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

**ధర్మపురి, ప్రభాతవార్త:**



ధర్మపురి మండలంలోని నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, మందుల నిల్వలు, పంపిణీ వివరాలను వైద్యురాలు శివకుమారిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, రోగుల వివరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు.

**.ధర్మపురి, ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపుతోందని మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తూ వారి సొంతింటి కలను ప్రభుత్వం నెరవేరుస్తోందని పేర్కొన్నారు. ధర్మపురి పట్టణంలోని 4, 8, 13వ వార్డులకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఆమె పాల్గొని, నూతన గృహాల్లోకి ప్రవేశించిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీపిరిశెట్టి రాజేష్, వేముల రాజేష్, మున్సిపల్ కౌన్సిలర్లు సంగి ఆనంద్, వొజ్జల లక్ష్మ ణ్, పవన్,తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని చర్చి నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

**స్థానిక సర్పంచ్ మరియు ,ప్రజావాణిలో ఫిర్యాదు**

**గొల్లపల్లి, ప్రభాతవార్త**



:గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రభుత్వ భూమిలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా చర్చి నిర్మాణం చేపట్టారని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన యువకులు సోమవారం మండల కేంద్రంలోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ సర్పంచ్‌లకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేపట్టడంతో పాటు, నిర్మాణ పనులకు గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత నిర్మాణంపై అధికారులు విచారణ చేపట్టి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రభుత్వ భూములను పరిరక్షి ంచడంతో పాటు, ఎలాంటి నిర్మాణాలైనా చట్టబద్ధమైన అనుమతులతోనే చేపట్టాలని అన్నారు.రాఘవపట్నం గ్రామంలో నిర్మించిన చర్చి స్థలం, నిర్మాణ అనుమతులపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగినట్లు తేలితే చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

### భూ రీసర్వేకు గడువుల నిర్దేశం..

# గ్రామాల వారీగా లక్ష్యాలు..

#### అధికారులకు కలెక్టర్ ఆదేశాలు ..

#### మల్కాపూర్‌లో వారాంతంలోగా పూర్తి చేయాలని స్పష్టం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** భూముల రీసర్వే ప్రక్రియలో వేగం పెంచడంతో పాటు కచ్చితత్వానికి ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని నిర్ణీత గడువుల్లో సర్వే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్ల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. సోమవారం రామగుండం మండలం మల్కాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

#### వారాంతంలోగా మల్కాపూర్ పూర్తి

మల్కాపూర్ గ్రామంలో చేపట్టిన రీసర్వేను ఈ వారాంతంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే సందర్భంగా భూముల వాస్తవ విస్తీర్ణం, హద్దులు, సర్వే నంబర్లను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పాత రెవెన్యూ రికార్డుల్లోని వివరాలను క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చిన తర్వాతే తుది వివరాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు. తొందరపాటుతో తప్పులు జరిగితే భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.

#### మూడు గ్రామాలపై ప్రత్యేక దృష్టి

రీసర్వే ప్రక్రియలో వెనుకబాటును అధిగమించేందుకు ఇతర గ్రామాలపైనా కలెక్టర్ దృష్టి సారించారు. అల్లూరు గ్రామానికి సంబంధించిన కోరిలేషన్



స్టేట్‌మెంట్‌ను త్వరితగతిన సిద్ధం చేయాలని ఆదేశించారు. మల్యాలపల్లి గ్రామంలో సర్వే ప్రారంభించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. జంగావ్ గ్రామంలో నవంబరు నెలాఖరులోగా రీసర్వే ప్రక్రియను పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సంబంధిత బృందానికి నిర్దేశించారు.

#### హద్దుల నిర్ధారణలో జాగ్రత్తలు

భూ యజమానులకు ముందస్తు సమాచారం అందించి వారి సమక్షంలోనే భూముల హద్దులను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సర్వే నంబర్లు, విస్తీర్ణం, సరిహద్దుల విషయంలో రికార్డులకు, క్షేత్రస్థాయి వివరాలకు మధ్య వ్యత్యాసాలు కనిపిస్తే వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించాలని ఆదేశించారు. భూ యజమానులు వ్యక్తం చేసే అభ్యంతరాలను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

#### గడువుతోపాటు నాణ్యత ముఖ్యం

రీసర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేయడమే కాకుండా నమోదు చేసే వివరాలు భవిష్యత్తులోనూ ఉపయోగపడేలా కచ్చితంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వే బృందాలు సమన్వయంతో పనిచేస్తూ రోజువారీ పురోగతిని అధికారులకు నివేదించాలని సూచించారు. గడువుల పేరుతో నాణ్యతలో రాజీ పడకూడదని, ప్రతి గ్రామానికి నిర్దేశించిన లక్ష్యాలను పర్యవేక్షిస్తూ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యటనలో డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, రీసర్వే సిబ్బంది పాల్గొన్నారు.



## రెండున్నర సంవత్సరాల కాలంలో రైతులు..

#### పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు

#### ఇందిరమ్మ జయంతి రోజు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

#### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా... ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి,ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల, నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, జాయింట్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సమక్షంలో చేయూత పింఛన్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు రైతులు, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలుపరిచారని, రుణమాఫీ, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ పథకాలను అందించారని, ప్రస్తుతం నిరుపేదల కోసం చేయూత పెన్షన్లు మంజూరీ చేశారని పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలో వికలాంగుల పెన్షన్లు 114, ఒంటరి మహిళల (వివాహం అయినవారు), పెన్షన్లు 30, ఒంటరి మహిళలు (వివాహం కాని వారు) 2, కల్లుగీత కార్మికులు 32, చేనేత కార్మికుల పెన్షన్లు 11, వితంతువుల పెన్షన్లు 235, పట్టణంలో 424 పెన్షన్లు మంజూరు కాగా వాటిని ఆయాల అధికారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాల్ రావు, కమిషనర్ కిర్తి నాగరాజు, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, జిల్లా అర్చన శ్రవణ్ కుమార్, కనుమల్ల రాజశేఖర్, వడ్నూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, కొత్త సుమలత గంగారెడ్డి, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్ తో పాటు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మునిగాల చందు అనుమాండ్ల సత్యం తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధికి పాలకవర్గం వేగంగా అడుగులు వేస్తోంది

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్... 41 వ డివిజన్ లో రూ. 50 లక్షలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..





**కరీంనగర్, ప్రభాత వార్త ప్రతినిధి :** నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ ముందుకు సాగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా సోమవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 41 వ డివిజన్ లో పర్యటించారు. భగత్ నగర్ భగత్ సింగ్ చౌరస్తాలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పోరేటర్ నాంపల్లి రేణుక శ్రీనివాస్ తో కలిసి యూఐడిఎఫ్ కు చెందిన రూ. 50 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం భగత్ సింగ్ చౌరస్తాలో భగత్ సింగ్ విగ్రహానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ పాలకవర్గం ద్వారా పెద్ద అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. డివిజన్ల లో డ్రైనేజీ, రోడ్ల సమస్యలు లేకుండ ప్రతి డివిజన్ లో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే పాలకవర్గం ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ చొప్పరి జయశ్రీ, ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక సోమవారం..
# భీమేశ్వరాలయం భక్తజన సంద్రం..

#### రెండో సోమవారం సందర్భంగా పోటెత్తిన భక్తులు..

#### స్వామివారిని దర్శించుకున్న 80 వేల మంది భక్తులు..

#### భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించిన మహిళలు..

#### స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం..

**వేములవాడ ప్రభాతవార్త:** కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం పవిత్రతను పురస్కరించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తుల రాక ప్రారంభం కావడంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. కంగా ఉండటంతో దర్శనానికి దాదాపు ఆరు గంటల సమయం పట్టింది. కార్తీక మాసం సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించారు. దీపాల కాంతులతో భీమేశ్వరాలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శివనామస్మరణలు, భక్తుల పూజలు, కార్తీక దీపారాధనతో ఆలయ వాతావరణం భక్తిమయంగా మారింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టారు. క్యూ లైన్లు, దర్శన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఆలయ ఈఓ రమాదేవి స్వయంగా భక్తుల రద్దీని పరిశీలిస్తూ అధికారులకు తగిన సూచనలు చేశారు. కార్తీక మాసం రెండో సోమవారం కావడంతో భీమేశ్వరాలయం భక్తులతో పోటెత్తగా, శివయ్య దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం.. శారీరక దృఢత్వం

#### మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయ

**తిమ్మాపూర్,ప్రభాత వార్త,నవంబర్ 16:** క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, ఐకమత్యం వంటి సుగుణాలను అలవర్చుతాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. చదువుతోపాటు క్రీడలకు కూడా విద్యార్థులు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల బాలికల ఎల్ యం డి కాలనీ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో నిర్వహించిన అండర్14, అండర్19 క్రీడా పోటీల ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పోటీల్లో ఎల్ఎండీ కాలనీలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి సుమారు 500 మంది విద్యార్థినులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, టెన్ని కాయిట్ తదితర క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అండర్14 వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌లో మానకొండూర్ బాలికలు, అండర్ 19 విభాగంలో చిట్టాపూర్ బాలికలు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం, విద్యాసంస్థలు మరింత ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రిజినల్ కో ఆర్డినేటర్ ఎం. అంజలి, ప్రిన్సిపాల్ సరిత, ఉమ్మడి జిల్లా ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.





### 57 ఏళ్లు దాటిన జర్నలిస్టులకు

## పెన్షన్ పథకం అమలు చేయాలి

### పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్, జర్నలిస్టు సంఘాల నాయకులు

### జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** 57 ఏళ్లు దాటిన జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పెద్దపల్లి జిల్లా జర్నలిస్టుల తరఫున జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను ఆయన ఛాంబర్‌లో కలిసి సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. వివిధ జర్నలిస్టు యూనియన్ల నాయకులు, సీనియర్ జర్నలిస్టుల మద్దతుతో 57 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు వృద్ధాప్య పెన్షన్ తరహాలో పథకం అమలు చేయాలని ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ప్రమాదాల్లో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు నష్టపరిహారంతో పాటు పెన్షన్ అందించాలని, వారి పిల్లలకు విద్యాసంస్థల్లో రాయితీలు కల్పించాలని విధి నిర్వహణలో ప్రమాదాలకు గురై వికలాంగులుగా మారినవారికి, అనారోగ్యంతో ఇంటికే పరిమితమైన జర్నలిస్టులకు కూడా వికలాంగుల పెన్షన్ పథకాన్ని వర్తింపజేయాలని తెలిపారు. తెలుగు ప్రభ యాజమాన్యం చేపట్టిన ఈ ప్రతిపాదనను రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా కొనసాగించి, రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ ఉద్యమానికి మద్దతుగా సంతకాలు చేసిన జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ , ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ , పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్, , జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్, టీ ఎస్ జేయూ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవునూరి సంపత్, డీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి కుమార్, డీజేఎఫ్ డబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దార మధు, టీ ఎస్ జేయూ జిల్లా జనరల్ సెక్రటరీ కే. సురేష్, సీనియర్ జర్నలిస్టు సబీర్ భాష, జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు షకీల్, జర్నలిస్టులు ఈ. వెంకటేష్, సిరిమల మధు, కంది కృష్ణారెడ్డి, సురేష్, సీనియర్ జర్నలిస్టు దొమ్మేటి రాజేష్ పాల్గొన్నారు. వినతికి మద్దతుగా సంతకాలు చేసిన వారిలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యుడు ఆరెల్లి మల్లేష్, సీనియర్ జర్నలిస్టు కట్ట నరేంద్ర చారి, టీయూడబ్ల్యూజేఎ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. అశోక్, ఐజేయూ 143 నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంతర్ ప్రకాష్, డబ్ల్యూజేఎ స్టేట్ సెక్రటరీ బెజ్జంకి నరేష్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజు, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిరి తిరుపతి, ఫోటోగ్రాఫర్ సతీష్ రెడ్డి, , టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోగుల విజయకుమార్ ఉన్నారు.

## సైక్లింగ్‌తో క్రీడాకారులకు ఉపాధి అవకాశాలు

### పతకాలు సాధిస్తే ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సైక్లింగ్ క్రీడలో ప్రతిభను నిరూపించుకుంటే క్రీడా రంగంలోనే కాకుండా ఉద్యోగ, ఉన్నత విద్యలోనూ మెరుగైన అవకాశాలు పొందవచ్చని తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ వెలోడ్రామ్‌లో సోమవారం ప్రారంభమైన అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ దక్షిణ భారత జోన్ పోటీల్లో పాల్గొన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టును ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు భారతీయ రైల్వేలు, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, పోలీసు శాఖలతోపాటు వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో క్రీడా కోటా కింద ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని వివరించారు. సైక్లింగ్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయి ధ్రువపత్రాలు కలిగిన విద్యార్థులకు ఉన్నత విద్యలోనూ క్రీడా కోటా ప్రయోజనాలు అందుతాయని తెలిపారు. యువత సైక్లింగ్‌ను కేవలం వ్యాయామంగా కాకుండా భవిష్యత్తుకు బాటలు వేసే క్రీడగా చూడాలని సూచించారు.పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జట్టు పాల్గొనడం పట్ల అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులు నిరంతర సాధనతో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి విజయ్ కాంతారావు, కోచ్ చంద్రారెడ్డి, పెద్దపల్లి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు అసంపల్లి శ్రీనివాస్, కార్యదర్శి తగరపు శంకర్, కరీంనగర్ సైక్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి సురభి వేణుగోపాల్, సుల్తానాబాద్ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శారద తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి యువతకు విదేశాల్లో కొలువుల అవకాశం

### జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్

### నవంబర్ 20న ఐడీఓసీలో విదేశీ ఉద్యోగాల రిజిస్ట్రేషన్ మేళా



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే పెద్దపల్లి జిల్లా నిరుద్యోగ యువతకు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధి కార్యాలయం, టామ్‌కామ్ సంస్థ సంయుక్త సమన్వయంతో నవంబర్ 20న పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని జిల్లా ఉపాధి కార్యాలయం గది నంబర్ 233లో రిజిస్ట్రేషన్ మేళా ఏర్పాటు చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ మేళాలో జర్మనీ, ఆస్ట్రియా, ఐర్లాండ్, సౌదీ అరేబియా, మారిషస్, ఖతార్, ఇజ్రాయెల్, దుబాయ్, మలేషియా, అమెరికా, ఫిజీ, జపాన్ తదితర దేశాల్లోని ఉద్యోగాలకు సంబంధించి అర్హులైన వారి వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు. రిజిస్టర్డ్ నర్సులు, ఫిజియోథెరపిస్టులు, ఆక్యుపేషనల్ థెరపిస్టులు, హోమ్ కేర్ నర్సులు, కేర్ గివర్లు, అసిస్టెంట్ నర్సులతో పాటు డ్రైవర్లు, స్టీల్ ఫిక్సర్లు, వెల్డర్లు, టైల్స్ మేసన్లు, షట్టరింగ్ కార్పెంటర్లు, స్కాఫోల్డింగ్, నిర్మాణ రంగ కార్మికులు, ఎక్స్కవేటర్, బ్యాక్‌హో ఆపరేటర్లకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఆయా పోస్టులకు బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం, నర్సింగ్ డిప్లొమా, బీపీటీ, డీపీటీ, ఎం.పీ.టీ, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్, పదో తరగతి తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు అర్హత పొందుతారని పేర్కొన్నారు. కొన్ని ఉద్యోగాలకు సంబంధిత అనుభవం, నర్సింగ్ లైసెన్స్‌తో పాటు ఐఈఎల్‌టీఎస్ లేదా ఓఈటీ అర్హతలు కూడా ఉండాలని స్పష్టం చేశారు. అర్హత, ఆసక్తి ఉన్న జిల్లాలోని నిరుద్యోగ యువత నవంబర్ 20న నిర్వహించే మేళాకు హాజరై రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఇందుకోసం విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, ఇతర అవసరమైన పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. ఉద్యోగాల వివరాల కోసం 080 3552 4946, 8985336947, 8121262441 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ వెల్లడించారు.

## కేజీబీవీ ఓదెల విద్యార్థినులకు ట్రంక్ పెట్టెల పంపిణీ

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ట్రంక్ పెట్టెలను గ్రామ సర్పంచ్ డాక్టర్ కనుకిరెడ్డి సతీష్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ (ఎస్ ఓ) కె. జ్యోతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనుకిరెడ్డి సతీష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ప్రభుత్వం విద్యార్థినులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థినులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి చేరడంతో పాటు తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థినులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయరమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కె. జ్యోతి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## రబీ సాగుకు ముందే

## రైతుల అవసరాల గుర్తింపు

### జిల్లా ఉద్యానశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ వెల్లడి

### ప్రత్యామ్నాయ పంటల వివరాలు యాప్‌లో నమోదు చేయాలని సూచన



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

రాబోయే రబీ 2026-27 సీజన్‌లో నీటి కొరత ఏర్పడే అవకాశాలను పరిగణనలోకి తీసుకుని వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని పెద్దపల్లి జిల్లా రైతులకు జిల్లా ఉద్యానశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు. ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులకు అవసరమైన సాగు వనరులు, ప్రోత్సాహకాలను ముందుగానే సమకూర్చే దిశగా ప్రభుత్వం రైతుల అవసరాల నమోదును ప్రారంభించినట్లు తెలిపారు. ప్రత్యేక యాప్ ద్వారా చేపడుతున్న ఈ ప్రక్రియలో రైతులు ఎంచుకునే పంటలతో పాటు వాటికి అవసరమైన విత్తనాలు, మల్చింగ్ షీట్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ పరికరాలు, తీగజాతి కూరగాయల సాగుకు ఉపయోగించే శాశ్వత పందిళ్ల వివరాలను సేకరిస్తున్నారు. రైతుల అవసరాలను నమోదు చేసి ప్రభుత్వానికి పంపేందుకు హార్టికల్చర్ అధికారులు (హెచ్‌వోలు), వ్యవసాయ అధికారులు (ఏవోలు)కు ప్రత్యేక లాగిన్ ఐడీలను అందించారు. ఈ అవకాశాన్ని పెద్దపల్లి జిల్లా రైతులు వినియోగించుకోవాలని, రబీ సీజన్‌లో వరికి బదులుగా సాగు చేయాలనుకుంటున్న పంటల వివరాలతో పాటు వాటి సాగుకు కావాల్సిన విత్తనాలు, మల్చింగ్ షీట్లు, బిందు, తుంపర సేద్యం పరికరాలు, పందిళ్ల అవసరాలను సంబంధిత ఉద్యానశాఖ అధికారులు (హెచ్‌వోలు, హెచ్ఈవోలు), వ్యవసాయ అధికారులు (ఏవోలు, ఏఈవోలు)కు వెంటనే తెలియజేయాలని గడ్డం శ్యామ్ ప్రసాద్ కోరారు. సీజన్ ప్రారంభానికి ముందే ఈ వివరాలు ప్రభుత్వానికి చేరితే రైతులకు అవసరమైన సహాయాన్ని ముందస్తుగా అందించేందుకు వీలవుతుందని తెలిపారు. రైతులందరూ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం పంచాయతీ కార్యదర్శుల సామూహిక సెలవు

**జూలపల్లి,ప్రభాతవార్త:**

పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన సామూహిక సాధారణ సెలవు వినియోగించుకోవడానికి జూలపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న శాంతియుత ధర్నా కార్యక్రమానికి మద్దతుగా తాము కూడా స్వచ్ఛందంగా పాల్గొనాలని నిర్ణయించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.ఈ నేపథ్యంలో 17112026 (మంగళవారం) ఒక రోజు సామూహిక సాధారణ సెలవు వినియోగించుకొని జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి అనుమతి మంజూరు చేయాలని ఎంపీడీఓ ను కోరారు.పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని,ఈ డిమాండ్ సాధన కోసం ఉద్యోగులందరూ ఐక్యంగా ముందుకు రావాలని పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు.



### వార్డు సభ్యులకు సమాచారం

# లేకుండానే బాలసభ!

**హాజరు సంతకాల నమోదుపై అనుమానాలు..**

**ప్రజావాణిలో ఎంపీడీఓ కు వార్డు సభ్యుల ఫిర్యాదు**

**రెండో శనివారం విధుల నిర్వహణపైనా విచారణ జరపాలని డిమాండ్**

**జూలపల్లి,ప్రభాతవార్త:** జూలపల్లి మండలం వాడ్కపూర్ గ్రామ పంచాయతీలో బాలసభ నిర్వహణ వ్యవహారం వివాదాస్పదంగా మారింది.వార్డు సభ్యులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా బాలసభ నిర్వహించడమే కాకుండా, సమావేశానికి హాజరుకాని వార్డు సభ్యుల సంతకాలు కూడా నమోదు చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వార్డు సభ్యులు ఆరోపించారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.వార్డు సభ్యులు అందించిన ఫిర్యాదు వివరాల ప్రకారం.. ఈ నెల 14వ తేదీన ఉదయం 10 గంటలకు వాడ్కపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాలసభ నిర్వహించినట్లు మేరీ పంచాయతీ యాప్‌లో నమోదు చేశారు.అయితే ఈ సమావేశం గురించి గ్రామ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని,సమావేశానికి ఆహ్వానించలేదని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.హాజరుకాకున్నా సంతకాలు ఎలా వచ్చాయి?తాము బాలసభ సమావేశానికి హాజరు కాకపోయినా, ఎలాంటి సంతకాలు చేయకపోయినా తమ సంతకాలు ఉన్నట్లు యాప్‌లో లేదా సంబంధిత రికార్డుల్లో చూపిస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని వార్డు సభ్యులు తెలిపారు.ఇది తీవ్రమైన అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.అసలు హాజరు పట్టికను పరిశీలించి,అందులో నమోదైన సంతకాలు నిజమైనవో కాదో నిర్ధారించాలని అధికారులను కోరారు.సమావేశానికి సంబంధించిన ఫొటో లో గ్రామ సర్పంచ్ కనిపిస్తున్నప్పటికీ,సమావేశ నిర్వహణ విధానం,హాజరు నమోదు,మినిట్స్ తయారీ,యాప్‌లో వివరాలు అప్‌లోడ్ చేసిన తీరుపై పూర్తిస్థాయి విచారణ జరగాలని డిమాండ్ చేశారు.రెండో శనివారం విధులపై ఆరా తీయాలిఇదిలా



ఉండగా నవంబర్ 14 రెండో శనివారం కావడంతో ఆ రోజు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ అధికారిక ఉత్తర్వుల ఆధారంగా విధులు నిర్వహించారో పరిశీలించాలని వార్డు సభ్యులు కోరారు.ప్రత్యేక విధుల నిర్వహణకు ఏవైనా ఆదేశాలు జారీ అయ్యాయా? ఉంటే వాటి వివరాలు ఏమిటి? అనే అంశాలను కూడా విచారణలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.ఎనిమిది అంశాలపై విచారణకు డిమాండ్‌బాలసభకు సంబంధించిన అసలు హాజరు పట్టిక,సమావేశ నోటీసులు,అజెండా,మినిట్స్,ఫొటోలు,మేరీ పంచాయతీ యాప్‌లో వివరాలు నమోదు చేసిన వ్యక్తి, నమోదు చేసిన సమయం తదితర అంశాలను పరిశీలించాలని ఫిర్యాదులో కోరారు.వార్డు సభ్యులకు సమావేశ సమాచారం ఎందుకు ఇవ్వలేదో సంబంధిత అధికారులను ప్రశ్నించాలని పేర్కొన్నారు.విచారణలో తప్పుడు సంతకాలు లేదా తప్పుడు వివరాలు నమోదు చేసినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీ వ్యవహారాల్లో పారదర్శకత ఉండాలని,ప్రజాప్రతినిధులైన వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా సమావేశాలు నిర్వహించడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారంపై ఎంపీడీఓ స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి,విచారణ నివేదికను తమకు లిఖితపూర్వకంగా అందించాలని వాడ్కపూర్ గ్రామ వార్డు సభ్యులు కోరారు.అధికారుల విచారణతోనే బాలసభ నిర్వహణలో జరిగిన వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు సన్నాహాలు

**ఐపీఎఫ్ ఆధ్వర్యంలో ఫైనాన్స్ కమిటీ భేటీ..**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. జవహర్‌లాల్ నెహ్రూ సింగరేణి స్టేడియంలో నిర్వహించనున్న ఈ వేడుకల నిర్వహణకు సంబంధించి ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఐపీఎఫ్) జిల్లా కమిటీ సోమవారం ఫైనాన్స్ కమిటీ సమావేశం నిర్వహించింది. లక్ష్మీపురంలోని ఎఫ్‌సీఐ పరిధిలో ఉన్న ఎన్‌బీడీఎస్ చర్చిలో జరిగిన ఈ భేటీలో వేడుకల నిర్వహణకు అవసరమైన నిధుల సమీకరణ, ఆర్థిక వనరుల వినియోగం, వివిధ చర్చిల సహకారంపై చర్చించారు.జిల్లాలోని అన్ని క్రైస్తవ సంఘాలు, చర్చిలు ఒకే వేదికపైకి వచ్చి వేడుకల్లో భాగస్వాములు కావాలని ఐపీఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్చి నిర్వాహకులు, సంఘ పెద్దలు తమవంతు సహకారం అందించాలని కోరారు. క్రీస్తు బోధించిన ప్రేమ, శాంతి, సమాధాన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా వేడుకలను ఐక్యతకు ప్రతీకగా



## పెద్దపల్లి-జమ్మికుంటకు బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలి

**కలెక్టర్‌కు వినతిపత్రం. బీజేపీ అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్**

**ఓదెల,ప్రభాతవార్త:** పెద్దపల్లి నుంచి జమ్మికుంట వరకు నూతన బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని కోరుతూ ఓదెల బీజేపీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ సోమవారం పెద్దపల్లిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి నుంచి జమ్మికుంట వరకు ప్రయాణించే ప్రజలు సరైన బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ ఆటోలు, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తూ అధిక ఛార్జీలు చెల్లించాల్సి వస్తోందని, ప్రయాణ సమయంలో ప్రమాదాల భయం కూడా వెంటాడుతోందని పేర్కొన్నారు.పెద్దపల్లి నుంచి పెద్దబొంకూర్, కొత్తపల్లి, కొలనూర్, ఓదెల, పోత్కపల్లి, గుంపుల మీదుగా జమ్మికుంట వరకు నూతన బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలనూర్ మాజీ ఎంపీటీసీ, ఓదెల బీజేపీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్, నిమ్మనపల్లి సర్పంచ్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



నిర్వహించాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు.సమావేశంలో ఐపీఎఫ్ అధ్యక్షుడు ఎం. మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కె. దాస్, ప్రధాన కార్యదర్శి పి. డిలైట్ నతనియేల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి జె. ప్రహర్షి, కోశాధికారి ఈ. థామస్ బాబు, కార్యనిర్వాహక సభ్యులు పి. ప్రసన్న కుమార్, జె. దేవవర కుమార్, సలహాదారులు ఎం. మేషక్ పాల్, ఫైనాన్స్ కమిటీ సభ్యులు ఆర్. జిమ్మీ బాబు, రాజారావు, జె. సోలోమోన్, విలాసాగరపు శ్రీనివాస్, ఎం. స్టీఫెన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళా కార్పొరేటర్‌కు ప్రొటోకాల్ అవమానం!



**గోదావరిఖని,ప్రభాత వార్త:**ప్రజల చేత ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధికి ప్రభుత్వ కార్యక్రమంలో కనీస సమాచారం ఇవ్వకపోవడంపై వివాదం నెలకొంది. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని ఆరో డివిజన్ జనగామ గ్రామంలో దళిత మహిళా కార్పొరేటర్ ఆవుల శ్యామణిని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఆహ్వానించలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఇది ఉద్దేశపూర్వక ప్రొటోకాల్ ఉల్లంఘనగా పేర్కొంటూ బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, కార్పొరేటర్ ఆవుల శ్యామణి రమేష్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నెల 14న జనగామలో మేయర్ మహంకాళి స్వామి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని, అదే డివిజన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్పొరేటర్‌కు అధికారులు కనీస సమాచారం కూడా ఇవ్వలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.జనగామ డివిజన్‌లో అధికారిక కార్యక్రమాలు జరిగిన ప్రతిసారీ వ్యవసాయ శాఖ అధికారులు కార్పొరేటర్‌ను విస్మరిస్తున్నారని సమ్మయ్య యాదవ్ ఆరోపించారు. ఇది ఒక్క కార్యక్రమానికే పరిమితం కాదని, గతంలోనూ ప్రొటోకాల్ ఉల్లంఘనలపై ఫిర్యాదులు చేసినట్లు గుర్తుచేశారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రతిపక్ష కార్పొరేటర్లకు ప్రభుత్వ కార్యక్రమాల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.దళిత మహిళా ప్రజాప్రతినిధి పట్ల జరిగిన ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

# పెద్దపల్లి వార్త



## ప్రభుత్వ ఆసుపత్రిలోనే అన్ని వైద్య పరీక్షలు

**బయటకు పంపించే పరిస్థితి ఉండొద్దు..**

**అవసరమైన పరికరాలు సమకూర్చాలి నూతన భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి.. కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశం**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు అక్కడే అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. ఏ పరీక్షకూ రోగులను ప్రైవేటు కేంద్రాలకు పంపించే పరిస్థితి ఉండకూడదని, ఇందుకు అవసరమైన వైద్య పరికరాలను ఆసుపత్రిలో సమకూర్చుకోవాలని అధికారులను ఆదేశించారు.సోమవారం రామగుండంలోని సింగరేణి వైద్య కళాశాలలో నిర్వహించిన వైద్య కళాశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న పరికరాలు, అభివృద్ధి పనులపై సమీక్షించారు. అవసరమైన వైద్య పరికరాల జాబితాను వాటి అంచనా వ్యయంతో సహా సిద్ధం చేసి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు.ఆసుపత్రి అభివృద్ధికి కేటాయించిన నిధులను నిర్దేశిత ప్రయోజనాలకే వినియోగించాలని, ఖర్చులో పారదర్శకత పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి రోగులకు మెరుగైన వైద్యం అందేలా మోలిక సదుపాయాలను బలోపేతం చేయాలని సూచించారు.అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి నుంచి క్రిటికల్ కేర్ బ్లాక్ వరకు చేపడుతున్న రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు సింగ్, సీఎస్ఆర్ డాక్టర్ కృపాభాయ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ కిరణ్, టీజీఎంఐడీసీ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**జూలపల్లి,ప్రభాతవార్త:** జూలపల్లి మండలంలోని దూళికట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వాడకాపూర్, కాచాపూర్, కీచులాటపల్లి,బాల్ రాజు పల్లి,వెంకటరావుపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దూళికట్ట సింగల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు,జూలపల్లి సహకార సంఘ చైర్మన్ లోక జలపతి రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మ పోశాలు, స్థానిక నాయకులతో కలిసి సోమవారం రోజున వరి ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు పుల్లూరి ప్రశాంతి,మెండే తిరుపతి,కుంటూరి అంజమ్మ లక్ష్మణ్, పెంట కావేరి కిషోర్,మచ్చ అరుణ,వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు దాడి మనోహర్,కోరికంటి హరికిషన్,గ్రామ పాలకవర్గం సభ్యులు,డైరెక్టర్లు,సీఈవో రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి స్వామి, కొండ్ర సంతోష్,అడువాల తిరుపతి,రేశవేణి శ్రీనివాస్, నలిగేటి సది,పొన్నం రమేష్,హమాలి కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ క్లబ్ విజేతలకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఘన సన్మానం.

**. క్లబ్ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని**

**సూచజమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ క్లబ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన పాలకవర్గ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికల్లో గెలుపొందిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అందరినీ కలుపుకొని క్లబ్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో హుజురాబాద్ క్లబ్‌కు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. అనంతరం నూతన పాలకవర్గ



సభ్యులు ఎమ్మెల్యేను కలిసి, తమ విజయానికి అందించిన సహకారం, ప్రోత్సాహానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సన్మానం అందుకున్న నూతన పాలకవర్గ విజేతలు...వైస్ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావు, సెక్రటరీ కటుకూరి మల్లారెడ్డి, ట్రెజరర్ గారిపల్లి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు (ఈసీ మెంబర్లు) అనిల్ ఆకెనపల్లి, ధర్మారెడ్డి గడ్డం, నర్సా రెడ్డి కేసిరెడ్డి, రాజిరెడ్డి మ్యాకల, శ్రవణ్ పొనగంటి ఉన్నారు.

## ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుతో పాటు, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 4.63 లక్షల కొత్త పెన్షన్లను ఈ నెల 19న సిద్దిపేట వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని ప్రణవ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గానికి కొత్తగా 3,351 పెన్షన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, అర్హులైన లబ్ధిదారులందరికీ గ్రామాలు, పట్టణాల్లో చేయూత పెన్షన్ పత్రాలను అందజేస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంపై విమర్శలు....గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు ఇవ్వకుండా పేదలను విస్మరించారని ప్రణవ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం (మహాలక్షి ్మ),



రూ. 500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై ప్రణవ్ విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యేగా గెలిచి మూడు సంవత్సరాలైనా నియోజకవర్గానికి ఒక్క రూపాయి నిధులు కూడా తీసుకురాలేదని ఆరోపించారు. ఫోన్‌లో రీల్స్ చూడటం, ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేయడం తప్ప కౌశిక్ రెడ్డి చేసేది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రణవ్ పేర్కొన్నారు.

## మార్కెట్ చైర్ పర్సన్ గా తిరిగి పదవీ బాధ్యతలు స్వీకరించిన పుల్లూరి స్వప్న సదానందం.

**..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త**



;జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్‌పర్స న్‌రిజర్వేషన్ కు సంబంధించిన న్యాయపరమైన వివాదం కారణంగా తన పదవీకాలంలో కోల్పోయిన రెండు నెలల 17 రోజుల పదవీ కాలాన్ని పుల్లూరి స్వప్న సదానందం తిరిగి పొంది మళ్లీ మార్కెట్ చైర్ పర్సన్ గా సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ నెల 10వ తేదీతో పదవీకాలం ముగియగా, హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం సోమవారం తిరిగి మార్కెట్ కమిటీ చైర్‌పర్స న్‌గా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రిజర్వేషన్‌కు సంబంధించిన న్యాయపరమైన వివాదం కారణంగా తనకు దక్కాల్సిన రెండు నెలల 17 రోజుల పదవీకాలాన్ని కోల్పోవాల్సి వచ్చిందన్నారు. అయితే న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తిరిగి బాధ్యతలు చేపట్టే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, తనకు న్యాయం జరిగేలా సహకరించిన న్యాయస్థానానికి, తనకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.మార్కెట్‌కు వచ్చే రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, వారి పంటలకు గిట్టుబాటు ధర లభించేలా కృషి చేస్తానన్నారు.

## నేరాల నియంత్రణలో, నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు అత్యంత కీలకం

**-జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**

**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:**



శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, నేరాల ఛేదనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 గ్రామంలో ఏర్పాటు చేసిన 35 సీసీ కెమెరాలను, పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రస్తుత కాలంలో సీసీ కెమెరాలు ప్రతి గ్రామానికి, ప్రతి కాలనీకి, ప్రతి వ్యాపార సంస్థకు అదనపు భద్రతను కల్పించే సమర్థవంతమైన సాధనంగా మారాయని అన్నారు. నేరాలను అరికట్టడంలో, నేరస్థులను గుర్తించి త్వరితగతిన పట్టుకోవడంలో సీసీ కెమెరాల ద్వారా లభించే దృశ్యాలు అత్యంత కీలకమైన ఆధారాలుగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు.ప్రతి గ్రామం, పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, వ్యాపార సముదాయాలు, రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వల్ల నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయాందోళనలు ఏర్పడి నేరాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు, చోరీలు, గొడవలు, జరిగే నేరాలు మరియు ఇతర సంఘటనల విచారణలో సీసీ కెమెరాల ఫుటేజీ కీలక సాక్ష ్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రజలు తమ వ్యక్తిగత భద్రతతో పాటు తమ రక్షణ కోసం ప్రతి ఇల్లు, వ్యాపార సంస్థ, దుకాణం, అపార్ట్‌మెంట్ మరియు ఇతర ప్రాంగణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జగ్గసాగర్ (10), మెట్ల చిట్టాపూర్ (06), అరపేట (04), వీటం పేట (09), బంతుపేట్(06) గ్రామంలో ఏర్పాటు చేసిన 35 సీసీ కెమెరాలు గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మెట్ పల్లి మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని తమ గ్రామాలను మరింత సురక్షి తంగా తీర్చిదిద్దాలని కోరారు. అలాగే ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు, ఇన్స్పెక్టర్ లు సురేష్ బాబు, శ్రీనివాస్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, రాజు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు దేవతల ఆశీస్సులుండాలి.... ఎమ్మెల్యే

**బొడ్రాయి ప్రతిష్ఠకు 2.5 విరాళం అందజేసిన ఎమ్మెల్యే.**

**వీణవంక, ప్రభాత వార్త**



:వీణవంక మండల రెడ్డిపల్లి,కొత్తపల్లి, అచ్చముపల్లి గ్రామాల ప్రజలకు గ్రామదేవతల ఆశీస్సులుండాలని స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.సోమవారం పై గ్రామాల్లో భూ లక్షీ ్మ,మహాలక్షి ్మ, బొడ్రాయి, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమములో భాగంగా నాలుగవ రోజు పై దేవతల ప్రతిష్ఠ మహోత్సవం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాడి హాజరై గ్రామ దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన పై గ్రామాలకు ఉత్సవ కమిటీ ఘన స్వాగతం పలికి, శాలువాలతో సన్మానించారు.అనంతరం



ఆయన మాట్లాడుతూ ప్రతి మహోత్సవానికి ఈ గ్రామానికి చెందిన సుదూర ప్రాంతాల్లో నుండి రావడంతో గ్రామమంతా పండుగా వాతావరణం నెలకుందన్నారు.ఈ ప్రతిష్ఠకు ప్రస్తు త సర్పంచ్ ,మాజీ సర్పంచులు పోటీ పడగా రాజీ తో ఇద్దరు గ్రామస్థులతో కలిసి ఈ ప్రతిష్ఠ వేడుక జరుగడం ఆనందంగా ఉందన్నారు.దేవతల అనుగ్రహముతో పాడి పంటలు పండి,సుభిక్షంగా ఉండాలన్నారు.ఈ ప్రతిష్ఠ మహోత్సవానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన వంతుగా 2.5 లక్షల విరాళం అందజేశారు. కాగా కొత్తపల్లిలో గుంటి తిరుపతి బొడ్రాయి విగ్రహాలకు విరాళం అందజేశారు.విశ్రాంత ఉద్యోగి బ్రహ్మానంద రెడ్డి పోచమ్మ గుడి నిర్మాణానికి హామీ ఇచ్చాడు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి రాణి రాజు,మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు సత్యనారాయణ, పోతుల నర్సయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,సమ్మిరెడ్డి, పైడిమల్ల శ్రీనివాస్,వెంకన్న,గుంటి తిరుపతి తో ఆయా గ్రామాల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంకోసం బీజేపీ పట్టణ అధ్యక్షుడి నిరాహారదీక్ష

**అధికార యంత్రాంగం స్పందించకపోతే పోరాటం ఉధృతం చేస్తాం: దోనికెల నవీన్**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త**

:మెట్‌పల్లి పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు దోనికెల నవీన్ సోమవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పట్టణ సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం విచారకరమన్నారు.మెట్‌పల్లిలో నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని, సమీకృత కూరగాయల మార్కెట్ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అమృత్2 పథకం కింద చెరువు సుందరీకరణకు రూ.3 కోట్లు మంజూరైనా, పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదని, రూ.65 లక్షలు ఖర్చు చేసినట్లు చూపడంపై అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. పనులపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.పాత బస్టాండ్, ఆర్టీసీ డిపో, ఆరపేట చౌరస్తా వద్ద బస్సు షెల్టర్లు,



ప్రజా మరుగుదొడ్లు నిర్మించాలని, అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని కోరారు.ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని నవీన్ హెచ్చరించారు.ఈ దీక్షకు బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు, ప అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్, రాష్ట్ర డాక్టర్ సెల్ కన్వీనర్ డాక్టర్ గంగసాగర్ తదితరులు హాజరై సంఘీభావం తెలిపారు. బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, కౌన్సిలర్లు కోయల్ కార్ స్రవంతి లింగేశ్వర్, బిజెపి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజు పాల్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు జుంగుల అనిల్ గౌడ్, బత్తుల జగదీష్, సోషల్ మీడియా కన్వీనర్ పాస్కంటి శ్రీనివాస్, కలికోట శ్రీకాంత్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి:

**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్**

**వార్షిక తనిఖీల్లో భాగంగా మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:**

పోలీస్ శాఖలో సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన పోలీసింగ్ అందించడం, నేరాల నియంత్రణ, నేరాల ఛేదన, కేసుల దర్యాప్తు నాణ్యత, రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షి ంచేందుకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ సోమవారం మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసులు, పెండింగ్ కేసుల పురోగతి, దర్యాప్తు విధానం, నేరాల నియంత్రణ చర్యలు, స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో విచారించి, నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.స్టేషన్‌లో నిర్వహిస్తున్న రిజిస్టర్లు, రికార్డులు, సిబ్బంది విధుల కేటాయింపు, కార్యాలయ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.5 ఎస్ విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీస్ సిబ్బంది యూనిఫాం నీట్ టర్న్‌అవుట్‌తో ఉండాలని, క్రమశిక్షణ, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై వారి



సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన సూచనలు చేశారు.నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు.డయల్-112 కు వచ్చే ప్రతి కాల్‌పై వెంటనే స్పందించి, సంఘటన స్థలానికి అత్యంత వేగంగా చేరుకుని బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాత నేరస్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని, వారిని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ నేరాల నివారణకు కృషి చేయాలని సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమకు కేటాయించిన గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని తెలిపారు.ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణలో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ చెల్లింపుల భద్రత, మోసగాళ్లు అనుసరిస్తున్న కొత్త పద్ధతులపై ప్రజలను చైతన్యపరిచి, అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు, ఇన్స్పెక్టర్ లు సురేష్ బాబు, శ్రీనివాస్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, అనిల్,రాజు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మ ణ్ కుమార్**

**605 మందికి నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు.. 133 మందికి రూ.51.66 లక్షల చెక్కుల పంపిణీ**

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్ యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని 605 మంది లబ్ధిదారులకు నూతన చేయూత సామాజిక భద్రత పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే కల్యాణలక్షి ్మ, షాదీ ముబారక్ పథకాల కింద 8 మంది లబ్ధిదారులకు రూ.9.28 లక్షల విలువైన చెక్కులు, ముఖ్యమంత్రి సహాయనిధి కింద 125 మంది లబ్ధిదారులకు రూ.42.38 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. దోమలకుంట గ్రామంలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. బతిక పెళ్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.పేద కుటుంబాలకు ప్రభుత్వ అంఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు



చేయూత పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు కల్యాణలక్షి ్మ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు.సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రఘువరన్, తహసిల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కడారి తిరుపతి, స్థానిక సర్పంచ్ ఓరగల అరుణ శ్రీనివాస్, దోమలకుంట సర్పంచ్ బండారి మణెమ్మ శ్రీనివాస్, నాయకులు సంధి మల్లారెడ్డి, పూసాల తిరుపతి, తడగుండ రాజు, ధనియాల సురేష్, జీల రాకేష్, కాసేవేని కుమార్, చెట్ల కిషన్, బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు చేరువలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

రైతుల సంక్షేమమే లక్ష్ యంగా గ్రామగ్రామానికీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని అధ్వర్యంలో సోమవారం మంథని మునిసిపల్ పరిధి లోని గంగాపురి, శ్రీపాద కాలనీ, అంగులూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ప్రారంభించగా, గద్దలపల్లి, బిట్టుపల్లి కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. అలాగే ఖానాపూర్, ఎక్లాస్ పూర్, గోపాల్ పూర్, చిన్న ఓదాల, కన్నాల, నాగారం , గుంజపడుగు, సిరిపురం కేంద్రాలను సర్పంచులు సంగెం అరుణ గట్టయ్య, బొడ్డు రజిత శ్రీనివాస్, తొంబురపు సుజాత - తిరుపతి, మేడ రాజయ్య, నాగుల శారద రాజయ్య, గుడిసె గట్టయ్య, బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి, దండవేన సంధ్య బానేష్, గోదారి లక్షి ్మ లు ప్రారంబించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించేందుకు రవాణా ఖర్చులు భారంగా మారడంతో పాటు, రైతులు తమ విలువైన సమయాన్ని కొనుగోలు కేంద్రాల వద్దే గడపాల్సి వచ్చేదని అన్నారు.రైతుల కష్టాలను గుర్తించి అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో, అప్పటి పౌరసరఫరాల శాఖ మంత్రి, ప్రస్తుత ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ప్రతి గ్రామంలో రైతులకు చేరువగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో ఈసారి పొలాల్లోనే వ్యాపారులు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు ఈసారి పెట్టిన పెట్టుబడికి తగినట్లుగా అత్యధిక మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ప్రజాపాలనలో రైతులకు పంటకు మంచి ధర లభించి, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, ఉడుత మాధవి - పర్వతాలు యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య, వ్యవసాయ అధికారి నవ్య, ఎఇఒ ప్రత్యూష, ఏఎం సి వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ యాదవ్, ఆర్ టి ఐ మెంబర్ మంథని సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎరుకల స్రవంతి రమేష్ బాబు, నూకల కమల్, కుర్ర లింగయ్య, పెంటరి రాజు, లై శెట్టి రాజు, ఎల్లంకి వంశీ, ఏఎంసి డైరెక్టర్లు అంకుస్, ఊదరి శంకర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎక్కేటి అనంత రెడ్డి, మాజీ ఎం పిపి కొండ శంకర్, మాజీ వైస్ ఎంపిపి కొమ్మిడి స్వరూప్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, నాయకులు పేరవేన లింగయ్య యాదవ్, మంథని సత్యనారాయణ, మూల పురుషోత్తం రెడ్డి, అక్కపాక సంపత్, గుండా పాపారావు, ఆకుల శ్రీనివాస్, పుట్ట శంకరయ్య, బొబ్బిలి శ్రీధర్, మంథని శ్రీనివాస్, దాసరి రమాదేవి, రాములు, రాం రాజశేకర్, ఉదరి శంకర్, లలిత వెంకట స్వామి, సత్యనారాయణ, మిటుకు ర్నామూర్తి, పెరుగు సాయి తేజ, బాస అశోక్, గుంజ సత్యనారాయణ, అర్థం సదానందం, నాంపల్లి సతీష్, తమ్మిశెట్టి సతీష్, నాగరాజు, కొప్పుల రాజయ్య, సుదాటి మొగిలి, మోతుకు స్వప్న, మంథని రాజేష్, ముత్యాల లక్ష్మ ణ్, పొయిల రాజయ్య, పొట్ల శ్రీకాంత్, ఎల్క లక్షి ్మ సదానందం, బొల్లి సమ్మయ్య, ఉదరి లచ్చయ్య, రాజేశ్వరి, ఇసంపల్లి లక్షి ్మనారాయన, గోదారి మహేందర్, రైతు సంఘం నాయకులు, హమాలి సంఘం నాయకులు, నాయకులు, అధికారులు, తతితరులు పాల్గొన్నారు.

## పేదల ఇంట పెన్షన్ భరోసా: 364 మందికి మంజూరు పత్రాలు



**.గన్నేరువరం, ప్రభాతవార్త,**

గన్నేరువరం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో సోమవారం నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ జరిగింది. మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి మండలంలోని 364 మంది లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.., అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజాప్రభుత్వ లక్ష్ యమన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో ప్రజలు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో పదేళ్లు కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు.ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19న సిద్దిపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ పథకం రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి మేలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇప్ప నరేందర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాతంగి శిరీష అనిల్, డైరెక్టర్లు మైసంపెల్లి తిరుపతి, నందికొండ తిరుపతిరెడ్డి, జెల్లా రాజేశ్వరి, దేశారాజు అనిల్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కటకం తిరుపతి, సర్పంచులు మాదరి శ్రీనివాస్, రంగనవేణి లచ్చినర్సు, అరిగోతం గోపాల్ రెడ్డి, చింతల ఉమారాణి అనిల్, ఆకుల కవిత సంతోష్, జంగిటి ప్రకాష్, రేపాక బానవ్వ, కర్నె చంద్రయ్య, సొల్లు అజయ్ వర్మ, నందికొండ అనంతం, నాయకులు ముస్కు ఉపేందర్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, రేపాక బాబు, సందనవేణి ఐలయ్య, బండిరాములు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన అంబేద్కర్ సంఘం నాయకులు

**అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి**

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**



గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం (మాదిగ) నూతన అధ్యక్షుడు జేరిపోతుల నరేష్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సోమవారం సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ను ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం నూతన కమిటీ సభ్యులకు మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరుతూ సంఘం నాయకులు మంత్రికి వినతిపత్రం అందజేశారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, నిధుల విడుదలకు వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ సభ్యులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయిని ఎల్లేష్

**బోయిన్ పల్లి ,ప్రభాతవార్త**

బోయిన్ పల్లి మండలం లో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్ యంగా నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నేతలు పాల్గొన్నారు.

## తల్లి దండ్రులను పోషించని కారుణ్య ఉద్యోగి

**ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు**

**జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణానికి చెందిన సయ్యద్ సమి అనే వృద్ధ తండ్రి అనారోగ్య కారణాలతో తాను పని చేస్తున్న ఆఫీస్ స భార్డినేట్ ఉద్యోగం నుంచి తప్పుకొని తన పెద్ద కొడుకు సయ్యద్ సోహెల్ కు అనారోగ్య కారుణ్య నియమాక పథకం కింద 7 ఏళ్ల కింద ఉద్యోగం ఇప్పించగా అప్పటి నుంచి తల్లి దండ్రులకు వైద్య, పోషణ ఖర్చులు ఇవ్వక పోవడం తో పలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని మాకు ప్రభుత్వ ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టం కింద, కారుణ్య నియమక రూల్స్ మేరకు ప్రతినెలా రూ. 10 వేలు తన పెద్ద కొడుకు నుంచి ఇప్పించాలని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయ వాది హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించి, ఆయన సాయం తో సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం జిల్లా సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో ఆ తండ్రి సయ్యద్ సమి విలేకరులకు తన గోడు వినిపించారు. జగిత్యాల మున్సిపాలిటీలో ఆఫీస్ సభార్డినేట్ గా పని చేస్తున్న తాను అనారోగ్యంతో ఉద్యోగం నుంచి తొలగి తన పెద్ద కొడుకు సయ్యద్ సోహెల్ కు 7 ఏళ్ల కిందట ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించగా జగిత్యాల మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేస్తున్నాడని 7 ఏళ్ల నుంచి నుంచి ఇప్పటి వరకు తల్లి దండ్రుల మైన మాకు వైద్య పోషణ ఖర్చులు ఇవ్వక పోవడముతో పలు ఆర్థిక, శారీరక ఇబ్బందులు పడుతున్నందున తమకు ప్రతినెలా ప్రభుత్వ ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టం 2026,కారుణ్య నియామకం రూల్స్ మేరకు ప్రతి నెలా రూ. 10 వేలు తన పెద్ద కొడుకు సయ్యద్ సోహెల్ నుంచి ఇప్పించాలని కలెక్టర్ ను ప్రజావాణిలో కోరగా తగు సత్వర చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, మాజీ టీ ఉద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడు తూ అనారోగ్య, మెడికల్ ఇన్ వాలిడేషన్ పథకం రూల్స్ మేరకు తల్లి దండ్రులను పోషించని కొడుకు ఉద్యోగం నుంచి జిల్లా కలెక్టర్ సస్పెండ్ లేదా డిస్మిస్ చేసే వీలుందని, అంతే కాకుండా ప్రభుత్వ ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టం 2026 కింద ఆ ఉద్యోగికి ప్రతి నెలా వచ్చే వేతనం నుంచి రూ. 10 వేలు నేరుగా కట్ చేసి ఆ తండ్రి బ్యాంకు ఖాతాలో జమ చేయుటకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తారని, గతం లో ఇద్దరు కారుణ్య ఉద్యోగుల పైన జిల్లా ఉన్నతాదికారులు తీసుకున్న చర్యలను వివరించారు. వృద్ధ తండ్రి సయ్యద్ సమి వెంట సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జగిత్యాల డివిజన్ కాన్సిలియేషన్ అధికారి పి. సి. హన్మంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన డిఆర్ఓ కె.వై. ప్రసాద్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 83**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త**

:ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిఆర్ఓ కె. వై ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ కె. వై ప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల



పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 83 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో లు జీవాకర్ రెడ్డి, నరసింహా రావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణిపిల్లల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం జగిత్యాల కలెక్టరేట్‌లోని ప్రజావాణి ప్రాంగణంలో పిల్లల కోసం ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ హెల్ప్ డెస్క్ నిర్వహించబడింది.పిల్లల హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు, బాల్య వివాహ నిరోధక చట్టం 2006 మరియు పి ఓ సి ఎస్ ఓ చట్టం 2012 పై కూడా ఈ సందర్భంగా అవగాహన కల్పించడం జరిగింది. ఏదైనా



సమస్య ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు కాల్ చేయాలని పిల్లలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా విద్య వైద్య ఆరోగ్యశాఖ మరియు కార్మిక శాఖ బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## ఎన్నికలపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్ ప్రసునాంబ**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రతి విద్యార్థికి ఎన్నికలపై మరియు ఓటర్ల జాబితా పై అవగాహన ఉండాలని జిల్లా ఎడిషన్ కలెక్టర్ ప్రసూనాంబ తెలిపారు ఈరోజు స్థానిక ఓల్డ్ హై స్కూల్ లో ఎలెక్టోరల్ లిటరసీ క్లబ్ ల జిల్లాస్థాయి పోటీలను ప్రారంభించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు ఓటు హక్కు ప్రజాస్వామ్యం పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని విద్యార్థులకు క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్



అధికారి రమేష్ మండల విద్యాధికారి చంద్రకళ జగిత్యాల అర్బన్ మరియు రూరల్ తాసిల్దారులు రామ్మోహన్ హకీమ్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ఆనంద్ రావు కార్యక్రమ నిర్వాహకులు రాజశేఖర్ శివ ప్రసాద్ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు

## కొడిమ్యాలలో జాతీయ పత్రికా దినోత్సవం

**.. ఎస్ఐ నరేష్‌తో కలిసి కేక్ కట్ చేసిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సభ్యులు**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ ఆధ్వర్యంలో పత్రికా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్ఐ నరేష్‌తో కలిసి యూనియన్ సభ్యులు కేక్ కట్ చేసి ఒకరికొకరు పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికా రంగం



కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి వాస్తవ సమాచారాన్ని అందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల అధ్యక్షుడు కట్టెకోళ్ల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడు గడ్డం తిరుపతిరెడ్డి, యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్ని క

**జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..**



జగిత్యాల పట్టణ ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం నూతన పట్టణ కార్యవర్గ ఎన్నికలు సోమవారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జగిత్యాల పట్టణ అధ్యక్షుడిగా మూగల వెంకటస్వామి, కార్యదర్శిగా భోగ సాగర్, కోశాధికారిగా పిండేరు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి జిల్లా సంఘం అధ్యక్షులు కుసుమ శంకర్, కార్యదర్శి చంద్రశేఖర రావు, కోశాధికారి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా నాయకత్వం నూతనంగా ఎన్నికైన పట్టణ కార్యవర్గానికి అభినందనలు తెలియజేసి, సంఘం అభివృద్ధికి, ఆర్ఎంపీ, పీఎంపీల ఐక్యతకు కృషి చేయాలని ఆకాంక్షించారు.దాదాపు 12-13 సంవత్సరాల తర్వాత జగిత్యాల పట్టణ సంఘానికి ఎన్నికలు నిర్వహించడంతో సభ్యుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ఆర్ఎంపీ, పీఎంపీ సభ్యులు పాల్గొన్నారు.

**మున్సిపల్ సిబ్బందిని వ్యక్తిగత పనులకు వాడుకుంటున్నారని**

**ప్రజావాణిలో ఫిర్యాదు**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్,ఆయన తండ్రి,మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నివాసాల్లో ప్రైవేటు ఇంటి పనుల కోసం మున్సిపల్ సిబ్బందిని వినియోగించుకుంటూ పన్ను చెల్లింపుదారుల సొమ్మును దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై సోమవారం ప్రజావాణిలో జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేశారు ఫిర్యాదుదారుడు సమర్పించిన వివరాల ప్రకారం, గత కొన్ని సంవత్సరాలుగా సుమారు ఎనిమిది మంది మున్సిపల్ ఉద్యోగులను వారి వ్యక్తిగత ఇంటి పనుల కోసం నియమించడం వల్ల దాదాపు 2.46 కోట్ల రూపాయల మేర ప్రజాధనం దుర్వినియోగం అయినట్లు ఆరోపించారు. అంతేకాకుండా,ప్రస్తుతం కూడా ఇద్దరు మున్సిపల్ సిబ్బంది వారి నివాసాల్లో వ్యక్తిగత పనులు కొనసాగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజా సేవల కోసం జీతాలు పొందుతున్న సిబ్బందిని వ్యక్తిగత అవసరాలకు వాడుకోవడం నిబంధనలకు విరుద్ధమని ఈ వ్యవహారంపై నిష్పక్షపాత విచారణ జరిపి, ప్రస్తుతం ప్రైవేటు పనుల్లో ఉన్న సిబ్బందిని తక్షణమే విధుల నుండి తప్పించి తిరిగి మున్సిపల్ సేవలకు కేటాయించాలని,అలాగే దుర్వినియోగమైన నిధుల రికవరీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## మమతకు సీఎం సహాయ నిధి ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త**



జగిత్యాల పట్టణం 2వ వార్డుకు చెందిన రామగిరి మమత మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ, చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతుండగా స్థానిక కౌన్సిలర్ దయాల చంద్రకళ శంకర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మమతకు మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెదడు సంబంధిత చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2,50,000 విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు. ఈరోజు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగిరి మమత కుటుంబ సభ్యులకు రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దయాల శంకర్,సర్పంచులు ఆకుల మల్లేశం,నక్క హరీష్, ఆకుల తిరుపతి,రాజన్న గౌడ్,తోట లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.